




తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక








ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక 85 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ శుక్రవారం 02 జనవరి 2026


## గ్రామాల్లో గులాబీ

# జెండా రెపరెపలు

-మళ్ళీ 'కారు' వైపే జనం చూపు

- రైతు, మహిళా లోకంలో చెరగని ముద్ర వేసిన కేసీఆర్..

-పల్లెల్లో మారుమోగుతున్న 'జై తెలంగాణ' నినాదం.

- క్షేత్రస్థాయిలో పెరుగుతున్న ప్రజాదరణ చూసి వణికిపోతున్న పాలకపక్షం

- ఓటమి భయంతోనే హడావిడిగా మున్సిపల్ ఎన్నికల వ్యూహం



**అక్షరవిజేత ఎడిటర్ డా.బి,అనిల్ కుమార్/హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయ ముఖచిత్రం వేగంగా మారుతోంది. గత ఎన్నికల ఫలితాలతో సంబంధం లేకుండా, క్షేత్రస్థాయిలో మళ్ళీ బీఆర్ఎస్ పార్టీ బలం పుంజుకుంటోంది. ముఖ్యంగా పల్లెల్లో 'కారు' గుర్తు, కేసీఆర్ పేరు మారుమోగుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా సాగుతున్న రాజకీయ పరిణామాలను గమనిస్తే, రాబోయే రోజుల్లో గులాబీ జెండా మళ్ళీ తన పూర్వవైభవాన్ని చాటడం ఖాయంగా కనిపిస్తోంది.

**పల్లెల్లో తిరుగులేని శక్తిగా**

గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీకి ఉన్న పట్టు చెక్కుచెదరలేదని ప్రస్తుత పరిస్థితులు నిరూపిస్తున్నాయి. పదేళ్ల పాలనలో కేసీఆర్ గారు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయి. ఇప్పుడు ఆ పథకాల అమల్లో జరుగుతున్న జాప్యం, క్షేత్రస్థాయిలో ప్రజల్లో అసహనానికి దారితీస్తోంది. దీంతో ప్రజలు మళ్ళీ 'మన కేసీఆర్ సారే ఉంటే బాగుండేది' అని బాహాటంగానే చర్చించుకుంటున్నారు. యువత నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ గులాబీ పార్టీ వైపే మొగ్గు చూపుతున్నారు.

**మహిళలు, రైతుల మనసులో 'కారు' గుర్తు**

తెలంగాణ సమాజంలో అత్యంత కీలకమైన రైతాంగం, మహిళా లోకం కేసీఆర్ గారిని తమ ఇంటి పెద్దగా భావిస్తున్నారు.రైతన్నల భరోసాతో రైతుబంధు, ఉచిత విద్యుత్, సాగునీటి ప్రాజెక్టుల ద్వారా అన్నదాతల గుండెల్లో కేసీఆర్ శాశ్వత స్థానం సంపాదించుకున్నారు. నేడు సాగునీటి కష్టాలు మొదలవ్వడంతో రైతులు మళ్ళీ కారు గుర్తు వైపే చూస్తున్నారు.మహిళా శక్తితో ఆసరా పింఛన్లు, కల్యాణ లక్ష్మి, కేసీఆర్ కిట్ వంటి పథకాలతో ఆడబిడ్డల మనసు గెలుచుకున్న బీఆర్ఎస్, నేడు వారి ఆదరణతో దూసుకుపోతోంది. 'మళ్ళీ కారు రావాలి.. కేసీఆర్ సారు రావాలి' అన్నది సగటు మహిళ నినాదంగా మారింది.



# కేసీఆర్, హరీశ్‌ల సంతకాలు తెలంగాణ పాలిట మరణ శాసనం

**-'నీళ్లు-నిజాలు' పేరుతో ప్రజాభవన్‌లో కాంగ్రెస్ నేతలకు అవగాహన కార్యక్రమం**

**-జలవివాదాల అంశంపై కాంగ్రెస్ ముఖ్య నేతలతో సీఎం ఉన్నత స్థాయి సమావేశం**

౦ తెలంగాణ నీటి హక్కుల విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన వైఖరిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాజకీయ ఉనికిని కాపాడుకోవడం కోసమే మాజీ సీఎం కేసీఆర్ ఇప్పుడు జల వివాదాలను మళ్లీ తెరపైకి తెచ్చి, రెండు రాష్ట్రాల మధ్య భావోద్వేగాలను రెచ్చగొడుతున్నారని ఆయన తీవ్రంగా ఆరోపించారు. గురువారం ప్రజాభవన్‌లో ప్రభుత్వం నిర్వహించిన 'నీళ్లు-నిజాలు' కార్యక్రమంలో భాగంగా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.కేసీఆర్ ఒక్క సంతకం.. తెలంగాణకు శాపంఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమానికి ప్రధాన పునాది అయిన 'నీళ్లు, నిధులు, నియామకాలు' అనే నినాదాన్ని కేసీఆర్ తన పదేళ్ల పాలనలో పూర్తిగా విస్మరించారని విమర్శించారు. ముఖ్యంగా కృష్ణా జలాల పంపిణీ విషయంలో కేసీఆర్ తీసుకున్న నిర్ణయం తెలంగాణకు 'మరణశాసనం' రాసిందని ఆవేదన వ్యక్తం చేశారు. "ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన 811 టీఎంసీల కృష్ణా జలాల్లో, కేవలం 299 టీఎంసీలు మాత్రమే తెలంగాణకు చాలంటూ కేసీఆర్ సంతకం చేశారు. దీనివల్ల ఏపీకి 512 టీఎంసీలు దక్కాయి. ఇది తెలంగాణ రైతుల ప్రయోజనాలను దెబ్బతీయడమే. వాస్తవానికి నదీ పరివాహక ప్రాంతం ప్రకారం తెలంగాణకు 71 శాతం వాటా దక్కాలి. కానీ కేసీఆర్ కేవలం 34 శాతానికి అంగీకరించి రాష్ట్రానికి తీరని అన్యాయం చేశారు" అని రేవంత్ రెడ్డి గణాంకాలతో వివరించారు. "ఆనాడు ముఖ్యమంత్రిగా కేసీఆర్, నీటిపారుదల శాఖ మంత్రిగా హరీశ్ రావు పెట్టిన సంతకాలే తెలంగాణ పాలిట మరణ శాసనంగా మారాయి" అని రేవంత్ రెడ్డి ఘాటుగా వ్యాఖ్యానించారు. జూరాల ప్రాజెక్టు విషయంలో వీళ్లిద్దరినీ ఉరి తీసినా తప్పులేదు... ఇలాంటి వాళ్లను మిడిల్ ఈస్ట్ దేశాల్లో అయితే రాళ్లతో కొట్టి చంపుతారని వ్యాఖ్యానించారు. రాజకీయ మనుగడ కోసమే కొత్త డ్రామావరుసగా అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘోర పరాజయం పాలవడంతో ఆ పార్టీ మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. పార్టీపై పట్టు నిలుపుకోవడం కోసం, ప్రజల దృష్టిని మళ్లించడం కోసమే కేసీఆర్ ఇప్పుడు ఫామ్‌హౌస్ నుంచి బయటకు వచ్చి నీళ్ల పంచాయితీ మొదలుపెట్టారని ఆరోపించారు. ఇందుకోసం ఓ అబద్ధాల ప్రచార బృందాన్ని ఏర్పాటు చేసి కాంగ్రెస్ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.గత ప్రభుత్వ వైఫల్యాలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి 'కృష్ణా, గోదావరి జలాల కేటాయింపులు-వినియోగం' అనే అంశంపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గత ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. ముఖ్యంగా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై ఆయన కీలక వివరాలు వెల్లడించారు. "గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టు కోసం సుమారు రూ. 27,000 కోట్లు ఖర్చు చేసింది. కానీ ఒక్క ఎకరాకు కూడా సాగునీరు అందించలేకపోయింది. కనీస చట్టబద్ధమైన అనుమతులు కూడా లేకుండా పనులు ప్రారంభించి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారు" అని ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. గత పదేళ్లలో నీటిపారుదల రంగంపై బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 1.83 లక్షల కోట్లు ఖర్చు చేసినా, ఆశించిన స్థాయిలో కొత్త ఆయకట్టును సృష్టించలేకపోయిందని, పైగా ప్రాజెక్టుల కోసం రూ. 96,000 కోట్ల అప్పులు చేసి రాష్ట్రంపై తీవ్ర ఆర్థిక భారం మోపిందని ఆయన ఆరోపించారు.జనవరి 2న అసెంబ్లీ సమావేశాలు పున'ప్రారంభం కానున్న నేపథ్యంలో, నీటిపారుదల రంగంపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రేవంత్ రెడ్డి ప్రకటించారు. "కృష్ణా, గోదావరి జలాలపై అసెంబ్లీలో చర్చిద్దాం. దమ్ముంటే కేసీఆర్ చర్చకు రావాలి" అని సవాల్ విసిరారు. తెలంగాణ హక్కుల కోసం ట్రిబ్యునళ్ల వద్ద, చట్టపరంగా తమ ప్రభుత్వం పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు.

# నేటి నుంచి ఇంటింటికీ కొత్త పాస్‌బుక్‌ల పంపిణీ



ఆంధ్రప్రదేశ్‌లోని రైతులు, భూ యజమానులకు కూటమి ప్రభుత్వం నూతన సంవత్సరంలో కీలకమైన శుభవార్త అందించింది. రాష్ట్రంలో రిజిస్ట్రేషన్లకు తీవ్ర ఆటంకంగా మారిన 22ఏ నిషిద్ధ జాబితా నుంచి 5 రకాల భూములను తొలగిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ గురువారం తన శాఖలో తొలి సంతకం చేశారు.మంత్రి ఆదేశాల ప్రకారం, ప్రైవేట్ పట్టా భూములను 22ఏ జాబితా నుంచి సంపూర్ణంగా తొలగించారు. ఈ భూములకు సంబంధించి ఎవరైనా దరఖాస్తు చేసినా లేదా చేయకపోయినా, అధికారులే సుమోటోగా చర్యలు తీసుకుని జాబితా నుంచి తొలగించాలని స్పష్టం చేశారు. అదేవిధంగా, సరైన పత్రాలు ఉన్న మాజీ, ప్రస్తుత సైనిక ఉద్యోగుల భూములతో పాటు స్వాతంత్ర్య సమరయోధుల భూములను కూడా ఈ నిషిద్ధ జాబితా నుంచి మినహాయించాలని ఆదేశాలు జారీ చేశారు. మిగిలిన భూములపై త్వరలోనే మంత్రివర్గ ఉపసంఘం (జీవోఎం)లో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ, భూ యజమానుల హక్కులను కాపాడటమే తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని అన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతున్నామని వివరించారు. ఫ్రీహోల్డ్ భూములపై రెండు నెలల్లో సానుకూల నిర్ణయం తీసుకుంటామని, ఫిబ్రవరి నుంచి దీని అమలు ప్రారంభమవుతుందని హామీ ఇచ్చారు. జనవరి 2 నుంచి ఇంటింటికీ వెళ్లి రైతులకు కొత్త పాస్‌బుక్‌లు అందజేయనున్నట్లు ప్రకటించారు.భూ అక్రమాలను అరికట్టేందుకు ఆధార్‌తో సర్వే నంబర్‌ను అనుసంధానం చేసే ప్రక్రియ కొనసాగుతోందని, దీని కోసం ప్రత్యేక యాప్‌ను కూడా తీసుకువస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. భూ వివాదాల్లో తప్పు చేసిన అధికారులపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వ తాజా నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది రైతులకు, భూ యజమానులకు పెద్ద ఊరట లభించనుంది. భూ లావాదేవీలు ఇకపై సులభతరం అవుతాయని అంచనా వేస్తున్నారు.

## తెలంగాణ ప్రజల గుండెల్లో

# కేసీఆర్,గులాబీ జెండా శాశ్వతం

క్యాలెండర్‌లో తేదీలు, సంవత్సరాలు మారుతున్నాయని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓట్లు వేసిన ప్రజల జీవితాల్లో మాత్రం మార్పు రావడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక జీవితాల్లో మార్పులు ఏమో గానీ, తెలంగాణ రాకముందు రోజులు మళ్లీ కనిపిస్తున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణ భవన్‌లో ఆయన బీఆర్ఎసస్ పార్టీ నూతన సంవత్సర డైరీని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్రం రెండు సంవత్సరాలుగా అభివృద్ధి వైపు కాకుండా తిరోగమనం వైపు ప్రయాణిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఏర్పడక ముందు, కేసీఆర్ ముఖ్యమంత్రి కాకముందు ఉన్న పరిస్థితులు తిరిగి వస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కేంద్రంతో, సమైక్యవాదులతో కేసీఆర్ నాయకత్వంలో 14 సంవత్సరాలు పోరాటం చేసి తెలంగాణ సాధించామని అన్నారు.కేసీఆర్ పదేళ్ల కాలంలో తెలంగాణలో అభివృద్ధి పరుగులు పెట్టిందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పలు సమస్యలపై బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బలంగా గళమెత్తారని కేటీఆర్ అన్నారు. గెలుపోటములు శాశ్వతం కాదని, తాత్కాలికమని గుర్తు పెట్టుకోవాలని అన్నారు. తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ స్థానం, గులాబీ జెండా శాశ్వతమని అన్నారు. ఇతర పార్టీలకు తెలంగాణ రాజకీయాలు ఒక ఆట అయితే, బీఆర్ఎస్‌కు సంక్షేమం, అభివృద్ధి ముఖ్యమని అన్నారు.కేంద్రం, రాష్ట్రం కలిసి, రెండు పార్టీలు ఒకటై బీఆర్ఎస్‌పై దాడి చేస్తున్న విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ప్రజల దీవెన, దైవ ఆశీర్వాదం ఉన్నంతకాలం ఎవరూ ఏమీ చేయలేరని ధీమా వ్యక్తం చేశారు. ఎన్ని కుట్రలు చేసినా బీఆర్ఎస్‌ను అణచివేయడం ఎవరికీ సాధ్యం కాదని కేటీఆర్ అన్నారు. 2028లో తిరిగి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా చూడటమే బీఆర్ఎస్ లక్ష్యమని, అదే తమ ధ్యేయమని, ఆ దిశగా ముందుకు సాగాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.



# ఘనంగా సింగమలై అయ్యప్ప స్వాముల మహా పడిపూజ, ఇరుముడి పూజ.

## -అన్న ప్రసాదాలు అందించిన మాజీ పట్వారి జైన్ శ్రీరామ్ రెడ్డి కుటుంబ సభ్యులు.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-సింగమలై అయ్యప్ప స్వాముల మహా పడిపూజ, ఇరుముడి పూజ ఘనంగా నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం స్వయంభు శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ ఆవరణలో బిఆర్ఎస్ నియోజవర్గ యువజన విభాగం నాయకులు మడుపు శివ సాయి (గురు స్వామి) ఆధ్వర్యంలో సింగమలై అయ్యప్ప స్వాముల మహా పడిపూజ, ఇరుముడి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అన్న ప్రసాద ప్రభువు మాజీ పట్వారి జైన్ శ్రీరామ్ రెడ్డి కుటుంబ సభ్యులు అన్న ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా భారీ ఎత్తున భక్తజనం, వందలాది సంఖ్యలో హాజరయ్యారు. ప్రతి సంవత్సరం లాగానే గత 20 సంవత్సరాలుగా



అయ్యప్ప స్వాములకు అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు, ఆధ్యాత్మిక కార్యక్రమాల వల్ల మానవుని జీవితం సన్మార్గంలో నడుస్తుందని గురు స్వాములు వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు నాయిని సత్యనారాయణ, ముత్యాల



భాస్కర్, కాంగ్రెస్ నాయకులు ముత్యాల సంతోష్, ముత్యాల రాజు నిర్వాహకులు నందికొండ రవీందర్ రెడ్డి, జైన్ నరసింహారెడ్డి, తమ్మల కృష్ణా తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో గులాబీ జెండా రెపరెపలు

**ఓటమి భయం.. మున్సిపల్ ఎన్నికల అస్త్రం!**

గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీకి పెరుగుతున్న ఈ భారీ స్పందనను చూసి అధికార పార్టీ ఆత్మరక్షణలో పడిందనే చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది. పార్లమెంట్ ఎన్నికల తర్వాత పరిస్థితులు తమకు అనుకూలంగా లేవని గ్రహించిన ప్రభుత్వం, అడ్డదారిలోనైనా పట్టు నిలుపుకోవాలని చూస్తోంది. క్షేత్రస్థాయిలో ప్రజల మూడ్ బీఆర్ఎస్ వైపు మళ్లడంతో, వారిని డైవర్ట్ చేసేందుకు, ఓటమి భయంతోనే హడావిడిగా మున్సిపల్ ఎన్నికల నగారా మోగించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రజా వ్యతిరేకతను కప్పిపుచ్చుకోవడానికి మున్సిపల్ ఎన్నికలను ఒక వ్యూహంగా వాడుకోవాలని పాలకపక్షం భావిస్తోంది.అధికార గర్వంతో ప్రజలను విస్మరిస్తే ఏమవుతుందో కాలమే నిర్ణయిస్తుంది. కానీ, ప్రస్తుతం తెలంగాణ పల్లెలు మాత్రం గులాబీ రంగును పులుముకుంటున్నాయి. కేసీఆర్ గారి నాయకత్వం పట్ల మళ్ళీ బలమైన నమ్మకం ఏర్పడుతోంది. మున్సిపల్ ఎన్నికలు వచ్చినా, మరే ఎన్నికలు వచ్చినా ప్రజలు మాత్రం 'కారు' గుర్తుకే పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని స్పష్టమవుతోంది

# ఆదిభట్ల సర్కిల్ లో స్పెషల్ శానిటైజేషన్ ప్రారంభం




.అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళ ఆదేశానుసారం ఆదిభట్ల సర్కిల్ లో స్పెషల్ శానిటేషన్ 29 డిసెంబర్ 2025 నుండి 31 జనవరి 2026 వరకులో భాగంగా ఆదిభట్ల సర్కిల్ ను గురువారం సందర్శించిన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్ ఆర్.వి.కర్ణన్, జోనల్ కమిషనర్ చంద్రకళ, డిప్యూటీ కమిషనర్ బి.సత్యనారాయణ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆదిభట్ల సర్కిల్ పరిధిలోని కొంగరకలాన్ కలెక్టర్ ఆఫీస్ రోడ్డు మరియు నాగార్జునసాగర్ హైవే రోడ్ డివైడర్ మట్టి, రోడ్ సైడ్ గార్బేజ్ లిఫ్ట్ చేశారు. ఈ కార్యక్రమంలో డి.ఇ.ఇ ఎస్.డబ్ల్యూ.ఎం స్వర్ణ కుమార్, ఎఇఇ యోగేష్ రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ భాస్కర్, వనిత, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్, సురేష్, రాజేష్, శానిటేషన్ జవాన్ మల్లారెడ్డి, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాతావరణాన్ని రక్షించాలి

## -మొక్కలు నాటి భవిష్యత్ తరాలకి మంచి వాతావరణాన్ని అందించాలి

అక్షర విజేత గజ్వేల్:గజ్వేల్ నియోజకవర్గంలో శ్రీరాంపూర్ గ్రామం లో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేన ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా గజ్వేల్ నియోజకవర్గం సోషల్ మీడియా ఇంచార్జ్ కొమ్ము నవీన్ కుమార్ కుమారుడు కొమ్ము తారకరామారావు జన్మదిన సదర్భంగా మొక్కలు నటించిన గ్రీన్ ఇండియా హరిత సేన రాష్ట్ర కోర్డినేటర్ చెప్యాల రాజేశ్వర్ రావు కొమ్ము నవీన్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలుతెలిపారు. గురువారం రోజు మా పెద్దకొడుకు జన్మదిన సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా మొక్కలు నాటడం జరిగింది. జోగినిపల్లి సంతోష్ కుమార్ గ్రీన్ ఇండియా స్థాపించన అప్పటి నుంచి ఇప్పటివరకు మా నాయకులు కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు జన్మదినం సందర్భంగ మా కొడుకుల జన్మదినాలను పురస్కరించుకొని కూడా మా ఇంటి ఆవరణలో పల్లె ప్రకృతి వనంలో ఎన్నో మొక్కలు నాటడం జరిగింది జోగినిపల్లి సంతోష్ కుమార్ అందరూ మొక్కలు నాటాలి భవిష్యత్ తరాలకి మంచి వాతావరణాన్ని అందించాలని కోరుకుంటున్న సంతోష్ ఇలాంటి మంచి కార్యక్రమానీ ముందుకు తీసుకెళుతున్న



సంతోష్ కుమార్ కృషితో మేము కూడా ముందుకు వెళ్తున్నాం ఇదే విధానాన్ని రాష్ట్ర దేశ ప్రజలందరూ పాటిస్తూ మొక్కలు నాటుతూ ముందుకు పోవాలని కోరుకుంటున్నాను ఈ కార్యక్రమంలో రోహన్ తేజ్, గ్యానీ చిన్న పిల్లలు పాల్గొన్నారు.

# ఉప సర్పంచ్ యంపల్ల రవీందర్ రెడ్డిని అభినందించిన మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి.



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :- ఇబ్రహీంపట్నం బిఆర్ఎస్ పార్టీ నుండి కర్ణంగూడ ఉపసర్పంచిగా ఎన్నికైన యంపల్ల రవీందర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డిని, ఇబ్రహీంపట్నం బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డిని గురువారం మర్యాదపూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ కర్ణంగూడ గ్రామపంచాయతీ ఉపసర్పంచిగా ఎన్నికైనందున యంపల్ల రవీందర్ రెడ్డి ని మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి లు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కృపేష్, ఇబ్రహీంపట్నం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చిలకల బుగ్గ రాములు, ఉపాధ్యక్షులు గంగిరెడ్డి భాస్కర్ రెడ్డి, నాయకులు నల్లబోలు శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు పండల్ల దేవేందర్ గౌడ్, వార్డు సభ్యులు యంపల్ల మహిపాల్ రెడ్డి, రాజు గౌడ్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు యంపల్ల గోవర్ధన్ రెడ్డి, గో సేవకులు యంపల్ల సుధాకర్ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, దయాకర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, విజయ కాంత్ రెడ్డి, భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి జన్మదిన వేడుకలు





అక్షర విజేత గజ్వేల్:సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ వద్ద కేకు కట్ చేసి శాలువాలతో సత్కరించి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు.అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మర్కూక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాండ కనకయ్య గౌడ్, సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు బబ్బురి మల్లేశం గౌడ్, మాట్లాడుతూ,గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, పేదల పక్షాన నిలబడుతూ,ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న నర్సారెడ్డి అన్నా అంటే నేను ఉన్న అంటూ అందరికీ అందుబాటులో ఉంటూ, మంచి గుర్తింపు తెచ్చుకున్నారని వారు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి,గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, వంటి మామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ శంకర్, సీనియర్ నాయకులు సుగుణాకర్ రెడ్డి, చంద్ర శేఖర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు జితేందర్, గోవర్ధన్ రెడీ,వివిధ గ్రామాల సర్పంచ్ లు కవిత నర్సింలు, మంద నాగిరెడ్డి, ర్యాకం యాదగిరి, పత్తి నర్సింలు,కిష్టయ్య, శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర గవర్నర్ ను కలిసిన బీసీ సంఘ నాయకులు బజారు బిక్షపతి, ఆంజనేయులు

.అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-రాష్ట్ర ప్రజలందరూ ఆంగ్ల నూతన సంవత్సరంలో కొత్త ఆలోచనలకు ఆచరణాలకు నాంది పలకాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. గురువారం హైదరాబాదులోని గవర్నర్ అధికారిక నివాసం లోక్ భవన్ లో బీసీ సంఘం జిల్లా కార్యదర్శి బజారు బిక్షపతి, కొట్టాముల ఆంజనేయులు గవర్నర్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బజార్ బిక్షపతి మాట్లాడుతూ నూతన సంవత్సర రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతున్ని కోరుతున్నట్లు తెలిపారు.





# బాధిత కుటుంబానికి అండగా -రాథోడ్ రాందాస్...

అక్షరవిజేత మామడ:ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన మండలం లోని కొరిటికల్ గ్రామవాసి అయిన మేక రఘు కుటుంబాన్ని గురువారం రోజున గాయద్ పల్లి పల్లి మాజీ సర్పంచ్ రాందాస్ తో పాటు నల్ల లింగారెడ్డి పరామర్శించి రఘు మృతికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి కుటుంబానికి ఆర్థిక సహాయం ఆరువేల రూపాయలు అందించడం తో పాటు ముందు ముందు వారి పిల్లలకు చదువు విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న తనను సంప్రదించాల్సిందిగా తన సహాయ సహకారాలు ఎల్లకాలం ఉంటాయని రఘు లేని లోటు వారి కుటుంబకు తీరని లోటు అని అన్నారు. నల్ల లింగారెడ్డి తో పాటు తదితరులు బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వారిలో ఉన్నారు

# ముఖ్యమంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కొత్తకుర్మ దంపతులు.



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :- తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుమూల రేవంత్ రెడ్డి ని గురువారం టిపిసిసి రాష్ట్ర నాయకులు కొత్తకుర్మ శివకుమార్, కాంగ్రెస్ పార్టీ తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ దంపతులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ సెక్రటరీ కొత్తకుర్మ యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.



# రహదారి పై ప్రమాదం... ఆసుపత్రికి తరలించిన 108 సిబ్బంది.

అక్షరవిజేత మామడ: మండల కేంద్ర పరిధి రహదారి పై ప్రయాణం చేస్తున్న గుండాల నర్సయ్య(47) అదుపు తప్పి బైకు పై నుండి పడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ప్రమాద స్థలికి చేరుకున్న 108 పైలట్ విజయ్ కుమార్ ఈఎంటి శేఖర్ అంబులెన్స్ లో ప్రథమచికిత్స అందించి నిర్మల్ జిల్లా ఆసుపత్రికి తరలించారు.

# గురునానక్ యూనివర్సిటీలో విద్యార్థి ఆత్మహత్య.

## - యూనివర్సిటీ వద్ద విద్యార్థి సంఘ నాయకుల ధర్నా,

## -పోలీసుల అరెస్టు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలు ఎవరు చేసిన వదిలిపెట్టేది లేదు ఏసిపి రాజు.







అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-గురునానక్ కళాశాలలో బీటెక్ సిఇసి మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి రాము (20 సంవత్సరాలు) ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బుధవారం రాత్రి మద్యం తాగి కళాశాల హాస్టల్ లోకి రావడంతో తల్లిదండ్రులకు సమాచారాన్ని చేరవేసి నీపై కఠిన చర్యలు తీసుకుంటామని యాజమాన్యం బెదిరించడంతో రాము తీవ్ర దిగ్భ్రాంతికి లోనై ఆత్మహత్య చేసుకున్నట్టు స్నేహితుల ద్వారా తెలిసింది. తన గదిలోకి వెళ్లి డోర్ వేసుకున్నాడు అనే విషయం యాజమాన్యానికి తెలిపిన సమయానికి స్పందించలేదని, సమయానికి స్పందించి ఉంటే రాము బతికే వాడని విద్యార్థులు యాజమాన్యంతో ఆందోళనకు దిగారు. మృతుడి తల్లిదండ్రులకు ఇప్పటివరకు సమాచారం చేరవేయలేదని స్నేహితులు అంటున్నారు. విషయం తెలుసుకున్న విద్యార్థి నా సంఘాల నాయకులు, బిజెపి నాయకులు కళాశాల ఎదుట ధర్నా నిర్వహించారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఇబ్రహీంపట్నం పోలీసులు ధర్నా చేస్తున్న విద్యార్థి సంఘ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం ఏసిపి కె.పి.వి రాజు మాట్లాడుతూ... గురు నానక్ యూనివర్సిటీ విద్యార్థి గురువారం 11 గంటలకు ఉరిసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని, విషయం తెలుసుకున్న ఇబ్రహీంపట్నం పోలీసులు వెంటనే స్పందించి మృతదేహాన్ని మార్చురీ కి తరలించి విచారణ చేపట్టడం జరిగింది. ఈ క్రమంలోనే విద్యార్థి సంఘ నాయకులు కొంతమంది చట్టాన్ని తమ చేతిలోకి తీసుకొని యూనివర్సిటీ ఫర్నిచర్ ఇతర వస్తువులను ధ్వంసం చేయడం జరిగింది. చట్టానికి వ్యతిరేకంగా ప్రవర్తించిన ఎవరిని వదిలిపెట్టేది లేదని, కొత్తగా ఏర్పడ్డ ఫీచర్ సిటీలో హింసకు తావు లేదని, మళ్లీ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా వీరిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అలాగే కళాశాలలో ఏదైనా సంఘటన జరిగినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. విద్యార్థి మరణానికి గల కారణాలను మా ఎస్.హెచ్.ఓ మహేందర్ రెడ్డి విచారిస్తున్నారని చనిపోయిన విద్యార్థి ఫోన్ డేటా స్వీకరించి అతని మరణానికి గల కారణాలు స్వీకరిస్తున్నారన్నారు. చనిపోయిన విద్యార్థికి న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు విద్యార్థి సంఘ నాయకులు. చనిపోయిన విద్యార్థికి న్యాయం జరగాలని మేము పోరాటం చేస్తుంటే పోలీసులు యూనివర్సిటీ యాజమాన్యంతో కుమ్మక్కై మాపై అక్రమ కేసులు పెట్టాలని చూస్తున్నారని ఇబ్రహీంపట్నం బిజెపి మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల మహేందర్ అన్నారు. ఫర్నిచర్ ధ్వంసం పేరుతో మమ్మల్ని అరెస్టు చేసి విద్యార్థి హత్య కేసుని పక్కదోవ పట్టిస్తున్నారని పోలీసులు నిజమైన విచారణ చేసి చనిపోయిన విద్యార్థికి న్యాయం చేయాలన్నారు. లేనియెడల పెద్ద ఎత్తున పోరాటానికి సిద్ధమవుతామని, చనిపోయిన విద్యార్థి తల్లిదండ్రులకు న్యాయం చేసేలా తాము పోరాటం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు మైలారం పవన్, ఎస్ఎఫ్ఐ నాయకులు, బీజేవైఎం నాయకులు శశిధర్ రెడ్డి, దూసరి సందీప్, బిజెపి నాయకులు రాఘవేందర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

---

# గుంటూరు నగరపాలక సంస్థ మెరుగైన స్థానాన్ని సాధించింది.

### -రానున్న కాలంలో మరింతగా కృషి చేస్తా.. కమిషనర్ పులి శ్రీనివాసులు...



గుంటూరు, జనవరి, 01.గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో రానున్న కాలంలో నగరాభివృద్ధిపాటు సుందరీకరణ, సంక్షేమ కార్యక్రమాలు పెద్దఎత్తున చేపట్టడానికి కార్యాచరణ సిద్ధం చేశామని, గత ఏడాదిలో నగర ప్రజలు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, సీనియర్ సిటిజన్స్ అందించిన సంపూర్ణ మద్దతు ఈ ఏడాది మరింతగా కావాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు కోరారు. బుధవారం నూతన సంవత్సరం సందర్భంగా కమిషనర్ క్యాంప్ కార్యాలయంలో కమిషనర్ ని నగర పుర ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, వివిధ సంస్థలు, సంఘాల ప్రతినిధులు కలిసి పూల మొక్కలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, గుంటూరు నగరాన్ని స్వచ్ఛ, సుందర, పర్యావరణహిత నగరంగా తీర్చిదిద్దుకోవడానికి అందరీ భాగస్వామ్యంతో ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు. గత ఏడాది ప్రతి ఒక్కరి సహకారంతో చేపట్టిన పలు సంస్కరణల ఫలితంగా జాతీయ స్థాయిలో గుంటూరు నగరపాలక సంస్థ మెరుగైన స్థానాన్ని సాధించిందన్నారు. రానున్న కాలంలో మరింతగా కృషి చేస్తామని జిఎంసి తరుపున హామీ ఇస్తున్నామన్నారు. అలాగే ఈ నెలలో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటేలా, ప్రస్తుత తరానికి నాటి పండుగల ప్రాశస్త్యం తెలిసేలా నిర్వహించనున్నామని తెలిపారు.

### గుంటూరు శివా గ్రీన్ వ్యాలీ లో అంబరాన్ని తాకిన

# నూతన సంవత్సర సంబురాలు

### -సిల్వెస్టర్‌కు ఘన సత్కారం

గుంటూరు, జనవరి 1:గుంటూరు నగరంలోని అతి పెద్ద కాలనీల్లో ఒకటైన గోరంట్లలోని ' శివా గ్రీన్ వ్యాలీ ' లో గత రాత్రి నూతన సంవత్సర సంబరాలు అంబరాన్ని తాకాయి.తొలుత మిమిక్రీ స్టార్ సిల్వెస్టర్ చే మిమిక్రీ, వెంట్రిలాక్విజం బొమ్మతో చిన్నారులచే మాట్లాడించటం జరిగింది. తదుపరి ఆవుల రాము బృందం చే సంగీత కార్యక్రమాలు, కాలనీ బాల బాలికలతో నృత్య కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు కందుల యుగంధర్, కార్యదర్శి సోదా శివరాం, ఉపాధ్యక్షులు రమణమూర్తి, సంయుక్త కార్యదర్శి నరసింహ స్వామి, కాలనీ పెద్దలు గుంజుపల్లి భాస్కర్ తో పాటు సిల్వెస్టర్ కు అత్యంత సన్నిహితులైన సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు, తూములూరి రాజేంద్రప్రసాద్ లు సిల్వెస్టర్ ను శాలువాలతో ఘనంగా సత్కరించారు. దాదాపు 11 వేల కార్యక్రమాలను నిర్వహించిన సిల్వెస్టర్ ను కేంద్ర ప్రభుత్వం గుర్తించి ' పద్మశ్రీ ' అవార్డు తో సత్కరిస్తే ఆ కళనే గౌరవించినట్లు కాగలదంటూ వక్తలు ప్రస్తావించారు.

# జీవకోన అనాథ శరణాలయాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు



తిరుపతి/ జనవరి 1నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని తిరుపతి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, కుటుంబ సభ్యులతో కలిసి జీవకోనలో రైజ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న అనాథ శరణాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా శరణాలయంలో నివసిస్తున్న విద్యార్థులతో జిల్లా ఎస్పీ స్నేహపూర్వకంగా మమేకమై, వారి చేత కేక్ కట్ చేయించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విద్యార్థినులకు టవల్స్, నోట్‌బుక్స్, సబ్బులు, స్టేషనరీ తదితర అవసర సామగ్రిని అందజేశారు. జిల్లా ఎస్పీ స్వయంగా కుటుంబ సభ్యులతో కలిసి శరణాలయాన్ని సందర్శించడం పట్ల నిర్వాహకులు, విద్యార్థినులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. పోలీస్ శాఖకు సమాజంతో ఉన్న అనుబంధానికి ఇది చక్కటి ఉదాహరణగా నిలిచిందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, మాట్లాడుతూ,"పుట్టుకతో ఎవరూ అనాధలు కారు. నిజంగా అనాధలు అనేవారు తమ బాధ్యతలను వదిలేసిన వారే. సమాజం పిల్లల భవిష్యత్తుపట్ల మరింత బాధ్యతగా వ్యవహరించాలి" అని అన్నారు. ప్రతి పిల్లవాడి జీవితంలో భద్రత, విద్య, ఆత్మవిశ్వాసం కల్పించాల్సిన బాధ్యత మనందరిదేనని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అలిపిరి సీఐ రామ్ కిషోర్, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, శరణాలయం నిర్వాహకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అమరావతి రోడ్డులో రేషన్ షాప్ ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి...

గుంటూరు, జనవరి, 01.గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని అమరావతి రోడ్డులో ఉన్న 44వ డివిజన్ లో ఉన్న రేషన్ దుకాణాన్ని ఎమ్మెల్యే గళ్ళా మాధవి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.రేషన్ సరుకుల నిల్వలు, పంపిణీ విధానం, కార్డు దారులకు అందుతున్న సేవలపై ఆమె సమగ్రంగా పరిశీలించారు.కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమానంగా ప్రజలకు అందిస్తున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎక్కడా అక్రమాలకు తావులేకుండా పూర్తి పారదర్శకతతో రేషన్ సరుకుల పంపిణీ జరగాలన్నదే ఎన్డీయే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు.వైసీపీ పాలనలో ఈ రేషన్ దుకాణంలో అక్రమాలు చోటు చేసుకున్నాయని, అధికారుల తనిఖీల్లో అవకతవకలు నిర్ధారణ కావడంతో అప్పటి డీలర్ లైసెన్సును రద్దు చేసి, ఈ నెల నుంచి సుజాత కి షాప్ కేటాయించామని తెలిపారు. కొత్త డీలర్ ఆధ్వర్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరుకులు పంపిణీ జరుగుతున్నాయని ఎమ్మెల్యే సంతృప్తి వ్యక్తం చేశారు.సుజాత గారు తమ రేషన్ దుకాణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, వాటి లాగిన్ వివరాలను అధికారులకు అందించడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అక్రమాలను పూర్తిగా అరికట్టేందుకు ప్రతి రేషన్ దుకాణంలో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నదే తమ ఆలోచన అని తెలిపారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ఉన్న మొత్తం 90 రేషన్ షాపుల్లోనూ ప్రజా పంపిణీ సక్రమంగా అమలయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి వెల్లడించారు.ఇటీవల రేషన్ దుకాణాలు నెల మొదట్లోనే మూసేస్తున్నాయన్న ఫిర్యాదులు వినిపిస్తున్న నేపథ్యంలో, అలాంటి పరిస్థితులు ఎక్కడా రాకుండా ప్రజా పంపిణీ వ్యవస్థ సజావుగా నడవాలన్న దృఢ సంకల్పంతో తాము పనిచేస్తున్నామని చెప్పారు. వృద్ధులు, అసహాయులకు ఇంటి వద్దకే రేషన్ సరుకులు అందించడం కూడా మంచి శుభ పరిణామమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు.ఈ నెల నుంచి రేషన్ దుకాణాల్లో గోధుమ పిండి పంపిణీ ప్రారంభించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. బహిరంగ మార్కెట్‌లో కిలో రూ.70 ఉన్న గోధుమ పిండి, చౌక దుకాణాలలో కేవలం కిలో రూ.20కే అందుబాటులో ఉంటుందని చెప్పారు. అలాగే పంచదార కూడా బహిరంగ మార్కెట్‌లో రూ.50 ఉన్న పరిస్థితుల్లో, అర్ధ కిలో రూ.17కే ఇవ్వడం జరుగుతోందని తెలిపారు. ఇది కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ఎంత ప్రాధాన్యత ఇస్తుందనడానికి నిదర్శనమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు.

# బీసీ బంధు"కేసన"కు స్వగ్రామంలో ఘన సత్కారం



రేపల్లె..

రేపల్లె నియోజకవర్గ పరిధిలోని నిజాంపట్నం మండలం బొర్రావారిపాలెం లో ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు"బీసీ బంధు"కేసన శంకరరావును ఘనంగా సన్మానించారు. 2026 నూతన సంవత్సరం సందర్భంగా ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి పేదలు- బడుగుల ఆరాధ్య నాయకునికి శుభాకాంక్షలు తెలియజేశారు. పోటెత్తిన జన ప్రభంజనం తమ బీసీ బందును ఆత్మీయతానురాగాలతో గజమాలలు-బొకేలు-శాలువాలతో ఘనంగా సత్కరిస్తూ,తమ శుభాశీస్సులను తెలియజేశారు. అణగారిన వర్గాల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయేలా వారి నాయకత్వంలో గల్లీ నుండి ఢిల్లీ వరకు నిర్వహించిన అనేక ఉద్యమాలు-పోరాటాల గురించి తెలియజేస్తూ, పలువురు బీసీ నాయకులు-కార్యకర్తలు ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు.తనను సత్కరించిన నాయకులు-ప్రజలందరిని ఉద్దేశించి కేసన మాట్లాడుతూ,అనేక దశాబ్దాలుగా నిర్వహిస్తూ వచ్చిన బీసీ ఉద్యమాల ఫలితంగానే ఈనాడు కేంద్రం,జన గణనతో పాటే కులగణనకు సిద్ధపడటం అన్నారు. ఈనాటి రాష్ట్రంలోని కూటమి సర్కారు బీసీలకు ఇచ్చిన ఎన్నికల వాగ్దానాలు కూడా బీసీ సంక్షేమ సంఘం పోరాటాల ఫలితమేనన్నారు. వాగ్దానాలు చేయడంతోనే సరిపోదని,వాటిని చిత్తశుద్ధితో కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలన్నారు, డెడికేటెడ్ కమిషన్ వేసి-సమగ్ర కుల గణన జరపాలన్నారు. బీసీలకు ఇచ్చిన హామీల మేరకు జనాభా దామాషా మేరకు చట్టసభలలోను-స్థానిక సంస్థలలోనూ రిజర్వేషన్లను చట్టబద్ధ అమలుకు చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రంపై ఒత్తిడి పెంచైనా పార్లమెంటుచే రాజ్యాంగ సవరణ చేయించి,ఆపై రాజ్యాంగం షెడ్యూల్-9 లో పెట్టించడం ద్వారా పెంచిన బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ-చట్టపర రక్షణ కల్పించాలన్నారు. ఆ విధంగా బీసీలకు సామాజిక న్యాయం చేసి, బాబు-మోడీలు చరిత్ర పుటలలో చిరస్థాయిగా నిలిచిపోవాలని ఆశిస్తున్నామన్నారు. బీసీల రక్షణ చట్టం,ప్రమోషన్లలో రిజర్వేషన్లు, బ్యాక్లాగ్ పోస్టుల భర్తీ,50 ఏళ్లకే సామాజిక పెన్షన్లు అమలు చేయాలన్నారు. కేంద్రంలో ప్రత్యేక ఓబీసీ మంత్రిత్వ శాఖ-ప్రత్యేక బడ్జెట్ ఏర్పాటు చేయాలన్నారు. చట్టసభలలో ఓబిసి మహిళలకు సబ్- కోటానిస్తూ, మహిళా రిజర్వేషన్ చట్టానికి సవరణ చేసి అమలు చేయాలన్నారు. అన్ని రంగాలలో ఓబీసీల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు నందించాలన్నారు. బీసీల సాధికారితతోనే వికసిత్ ఆంధ్ర ప్రదేశ్-వికసిత్ భారత్ సాధ్యమని శంకరరావు ఈ సందర్భంగా అన్నారు. ఈ వేడుకలలో గ్రామ సర్పంచ్ కేసన నాగముత్యాలమ్మ,ఎంపిటిసి బొర్రా బండారంకమ్మ,రామకృష్ణ,కాగితాల సుబ్బారావు,జుజ్జువరపు సురేష్,చింతల ప్రసాద్,అనగాని హరికృష్ణ, అనగాని అనగాని శ్రీనివాసమూర్తి,రాఘవయ్య,ఏడుకొండలు చినబాబు,సాయిబాబు,కూరపాటి రాజు తదితరులు పాల్గొని ప్రసంగించారు



## వాసవి ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

రేపల్లె

01.01.26.రేపల్లెలో శ్రీ వాసవి ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మహిళా సంఘ సభ్యులు అందరూ పట్నంలోని శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో న్యూ ఇయర్ వేడుకలు చేయడం జరిగింది .. అందులో భాగంగా ఏం ఫర్ సేవ ఆశ్రమం బాలికలకు స్కూల్ బాక్సెస్, ఒక నెలకు సరిపడా పచారీ సామాను ఇవ్వడం జరిగింది. ఇప్పటివరకు పదవులు నిర్వహించిన మాజీ ప్రెసిడెంట్ 16 మందిని సన్మానించుకొని అందరూ కూడా 220 మంది సభ్యులు హ్యాపీ హ్యాపీ 20 26 కి ఆహ్వానం పలుకుతూ ప్రోగ్రామ్ చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు గౌరీ రామకుమారి , ప్రెసిడెంట్ సత్యవతి, సెక్రటరీ ఉషారాణి, ట్రెజరర్ మల్లేశ్వరి తో పాటు పాస్ట్ ప్రెసిడెంట్ స్ పద్మజ, కనకదుర్గ, యామిని ,మహాలక్ష్మి, రాధిక, లక్ష్మీ తాయారు. సభ్యులందరూ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఫిషర్మెన్ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు కోపనాతి నాగబాబు ఆధ్వర్యంలో న్యూ ఇయర్ వేడుకలు..



రేపల్లె

సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2026 సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కాంగ్రెస్ పార్టీ ఫిషర్మెన్ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు కోపనాతి నాగబాబు ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు పట్టణంలోని 16 వార్డు నందు నాగబాబు అభిమానులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు ఈ సందర్భంగా నాగబాబు కేక్ కట్ చేసి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాగబాబును గజమాలతో శాలువాలతో పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.. ఈ సందర్భంగా నాగబాబు కార్యకర్తలకు నాయకులకు అభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపల్లె నియోజకవర్గ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అభిమానులకు నాయకులకు పిసిసి రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డికి బాపట్ల జిల్లా అధ్యక్షులు రాష్ట్ర జనరల్ సెక్రెటరీ గంటా అంజిబాబు కు మాజీ కేంద్రమంత్రి ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎంపీ జేడీ శీలం లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు 2025 సంవత్సరం కన్నా 2026 సంవత్సరంలో ప్రజల ఆశలు ఆకాంక్షలు కోటి ఆశలతో శుభం కలగాలని నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ నాగబాబు శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో నగరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుళ్లూరు నారాయణరావు కాంగ్రెస్ పార్టీ నాయకులు మనోహర్ వాసు కాంగ్రెస్ పార్టీ ఫిషర్మెన్ విభాగం ప్రతినిధులు నాగబాబు అభిమానులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు..

# అంబరాన్నంటిన వేడుకలు..

## నూతన సంవత్సరానికి కోటి ఆశలతో ఘన స్వాగతం. న్యూ ఇయర్ జోష్.. జోష్..

రేపల్లె.. . 01.01.26 2025 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2026 నూతన సంవత్సరానికి ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు జిల్లా నియోజకవర్గస్థాయిలో పట్టణాల్లో బుధవారం రాత్రి నుంచి నూతన సంవత్సర సందడి నెలకొంది.. నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కేకులు కట్ చేసి ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు యువకుల సందడితో ఆయా ప్రాంతాలు బాణా సంచాలు కాలుస్తూ వేడుకలు అంబరాన్ని అంటాయి.. కోటి ఆశలతో అర్ధరాత్రి కొత్త సంవత్సరంలోకి అడుగు పెట్టారు ఈ ఏడాది అంతా మధురానుభూతులు పంచాలని ఆకాంక్షించారు. బుధవారం సాయంత్రం నుంచి నూతన సంవత్సర శోభ కనిపించింది. విద్యా. సంస్థల్లో నూతన సంవత్సర సంబరాలు అంబరాన్ని అంటాయి.. మహిళలు లోగిళ్ళ ముందు రంగులతో రంగవల్లులు వేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు అధికారులు ప్రజాప్రతినిధులు గృహాల్లో నూతన సంవత్సర వేడుకలు అట్టహాసంగా జరిగాయి ఆలయాలు చర్చిలలో ప్రత్యేక ప్రార్ధనలు జరిగాయి వ్యాపార విద్యాసంస్థలను విద్యుత్ దీపాలతో అలంకరించారు స్టీల్ షాపులు బేకరీలు కిటకిట. లాడాయి..కేకులు రెస్టారెంట్లలో ఆఫర్లు ఏర్పాటు చేశారు కొనుగోలు చేస్తే ఉచితంగా కోకు బాటిల్స్ ఆఫర్ ఇచ్చి భారీగా విక్రయాలు చేశారు భారీగా మద్యం కొనుగోలు జరిగాయి బిర్యానిలు నాన్ వెజ్ వంటకాలకు డిమాండ్ ఏర్పడింది అపార్ట్మెంట్లో ఉండే కుటుంబాలంతా ఒక చోట చేరి కొత్త సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు న్యూ ఇయర్ సందర్భంగా పోలీస్ శాఖ జిల్లా వ్యాప్తంగా నియోజకవర్గ స్థాయిలో పట్టణాల్లో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు..




**తీరంలో రిసార్టు కిటకిట. -తీరంలోని రిసార్ట్లో లలో**

బుధవారం రాత్రి నుండి న్యూ ఇయర్ వేడుకలు ప్రారంభమయ్యాయి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారితో సూర్యలంక రామాపురం నిజాంపట్నం హార్బర్ పరిస వారి పాలెం బీచ్ వద్ద పలు లాడ్జీలు.. రిసార్టు కిటికీటలాడాయి.. ముందస్తుగా లాడ్జీలు రిసార్టు బుక్ చేసుకుని మరీ వేడుకలను పెద్ద సంఖ్యలో జరుపుకున్నారు.

## రెండు ఎకరాల వరికుప్పలను దగ్ధం చేసిన గుర్తుతెలియని వ్యక్తులు...

### -ఆవేదన వ్యక్తం చేస్తున్న బాధిత రైతు రూ 60 వేల ఆస్తి నష్టం

బాపట్ల జిల్లా ఇన్చార్జి రేపల్లె ం

.మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని అద్దేపల్లి గ్రామానికి చెందిన కవులు రైతు కు చెందిన రెండు యకరాల వరికుప్ప దగ్ధమైంది. గ్రామంలోని దళిత వాడకు చెందిన కసుకుర్తి దుర్గారావు గత 18 సంవత్సరాల నుండి ఓ రైతు పొలాన్ని కౌలుకు తీసుకొని సాగు చేసుకుంటున్నాడు. బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు వరి కుప్పకు నిప్పంటించడంతో పూర్తిగా దగ్ధమైంది. బాధితుడు తెలిపిన కథనం ప్రకారం వరి కుప్ప కాలిపోవడంతో తనకు 60 వేల రూపాయలు నష్టం వాటిల్లిందని తెలిపారు.సంఘటనా స్థలాన్ని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా,యడ్ల జయశీలరావు,డొక్కు శ్రీనివాసరావు,కనపర్తి రమేష్,డొక్కు శ్రీనివాసరావు,కుంచె వెంకటేశ్వరరావు, కసుకుర్తి సాంబయ్య, సువా బాబురావు,కసుకుర్తి బుల్లియ్య,కామాల జైపాల్,పప్పల ఇర్మియ తదితరులు దగ్ధమైన వరికుప్పను పరిశీలించి బాధితుడిని పరామర్శించారు. భట్టిప్రోలు ఎస్సై ఎం శివయ్య సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు



## పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం

కోడుమూరు

సి బెళగల్ మండల ప్రజలందరికీ తెలియజేయడం ఏమనగా రెండవ తేదీ నుంచి 8వ తేదీ వరకు ప్రభుత్వము పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం పోలకల్ గుండ్రేవుల బురాన్ దొడ్డి పలుకుదొడ్డి ఎం సోమాపురం గ్రామాలలో పంపిణీ చేయడం జరుగుతుంది కావున ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు రైతులు వారి గ్రామాలలోని సంబంధిత సచివాలయం వద్దకు వచ్చి ఈ పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సి బెలగల్ తాసిల్దార్ వెంకటలక్ష్మి తెలియజేశారు



## ప్రముఖ వ్యాపారవేత్త మోపిదేవి శ్రీనివాసరావు కార్యాలయంలో న్యూ ఇయర్ సంబరాలు..



రేపల్లె వైసీపీ అధినేత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ సమక్షంలో ప్రముఖ వ్యాపారవేత్త.. పట్నానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మోపిదేవి శ్రీనివాస రావు.చేరుతారని ప్రచారంతో పట్టణంలో పలు కూడలి ప్రదేశాల్లో ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలతో నియోజకవర్గంలోని కాపులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున మోపిదేవి శ్రీనివాసరావు కార్యాలయం చేరుకుని న్యూ ఇయర్ సందర్భంగా పూలమాలలు, పూల బొకేలు, శాలువాలు తో మోపిదేవి శ్రీనివాసరావును ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వేల మంది నాయకులకు కార్యకర్తలకు న్యూ ఇయర్ సందర్భంగా ప్రేమ విందు ఏర్పాటు చేశారు... ప్రతి కార్యకర్తను నాయకుడిని మోపిదేవి శ్రీనివాసరావు ఆప్యాయంగా పలకరించి హ్యాపీ న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు.. దీంతో మోపిదేవి శ్రీనివాసరావు కార్యాలయం సందడిగా మారింది..



## వేణుగోపాల స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు..

రేపల్లె ధి.. 01.01.26ఐలవరం శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానంలో వేంచేసి ఉన్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారికి ధనుర్మాస కార్యక్రమాలు భాగంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు ప్రధాన అర్చకులు దీవి రఘునాధ చక్రవర్తి తెలియజేశారు ప్రతిరోజు వేణుగోపాలస్వామి నుండి సమరసత నగర సంకీర్తన సంఘం ఆధ్వర్యంలో నగర సంకీర్తనలు నిర్వహిస్తున్నారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరిస్తున్నారు ఈ కార్యక్రమంలో కొసనం భాస్కర వెంకటరమణ జొన్నాదుల సాంబశివరావు, వామనపల్లి కోటేశ్వరరావు దీపాల వాసు, గోలి బాబురావు కొడాలి నరసింహారావు చందలూరి సత్యనారాయణ సూర్యావతి తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన టిడిపి శ్రేణులు

భట్టిప్రోలు,మేజర్ న్యూస్:2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు వేమూరు శాసనసభ్యులు మాజీ మంత్రి నక్కా ఆనందబాబుకు భట్టిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ శ్రేణులు గురువారం శుభాకాంక్షలు తెలిపారు.మండల పరిధిలోని పలువురు పార్టీ శ్రేణులు వాహనాలలో తరలివెళ్లారు.అదేవిధంగా మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని తెలుగుదేశం పార్టీ శ్రేణులు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూ నుగుంట్ల సాయిబాబా ఆధ్వర్యంలో ప్రత్యేక వాహనాలలో గుంటూరు తరలి,క్యాంపు కార్యాలయంలో ఆనందబాబుకు పుష్పగుచ్చాలు పూ లమాలలు అందించి, శాలువాలతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ ను సాయిబాబా ఆధ్వర్యంలో కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డొక్కు శ్రీనివాసరావులు,ఎడ్ల జయశీలరావు,కంభం సుధీర్,కుంచె వెంకటేశ్వరరావు, అన్వర్ ఆలీ పఠాన్, కొలుసు పోతురాజు, ఆదిన బసవ పున్నయ్య,కొన్నిపాటి లోకానంద్, సుభాని,శంషుద్దీన్ తదితరులు ఉన్నారు.





# మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యంకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### -చిల్లకూరు పిఎసిఎస్ ఛైర్మన్ కె.వి. నాయుడు



పెళ్లకూరు, జనవరి 1 మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం కు చిల్లకూరు వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులు కొచ్చర్ల. వెంకటరమణయ్య నాయుడు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.గురువారం నాయుడుపేట పట్టణంలోని మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం నివాసంలో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో ఆయన పాల్గొని మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నెలవల సుబ్రహ్మణ్యం కు శాలువాలు కప్పి,పుష్పగుచ్చం అందజేసి,సన్మానించి 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కొచ్చర్ల. ప్రతాప్ నాయుడు, దుర్గి.చంద్రయ్య నాయుడు, కొచ్చర్ల. గజేంద్రనాయుడు, కుర్ర.రమేష్ రెడ్డి,లెక్కల పూడి మునికృష్ణ నాయుడు, దుర్గి.రమేష్ నాయుడు, వడ్లపూడి బాలయ్య, ఇట్టేటి రమణయ్య, వెంపటి. తిలక్ బాబు, పాలూరు. రోశయ్య, పానకం ముని రాజా, వెంకటేష్, చోడవరం రఘు, కొచ్చర్ల.సురేష్, షేక్ మస్తాన్ పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు .

## పుట్ట వారి ఇంటిలో నూతన సంవత్సరం సందర్భంగా 350 చీరలు ఫ్రూట్స్ స్వీట్స్ పంపిణీ



బుచ్చిరెడ్డిపాలెం జనవరి 1.బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలో న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ మేరకు జొన్నవాడ శ్రీ మల్లికార్జున సమేత కామాక్షితాయి ఆలయ మాజీ చైర్మన్ పుట్టా సుబ్రహ్మణ్యం నాయుడు, కౌన్సిలర్ పుట్ట లక్ష్మీకాంతమ్మ వారి గృహంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో కామాక్షితాయి అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. నేడు వారు చేస్తున్న సేవలను స్ఫూర్తిదాయకంగా తీసుకొని తాము కూడా మున్సిపల్ కార్మికులకు, పలువురు పేదలకు 350 చీరలు స్వీట్లు పంపిణీ చేయడం సంతోషదాయకంగా ఉందన్నారు. మున్సిపల్ కార్మికులు ఎండనక వాననక నిత్యం ప్రజల సేవ కోసం అహర్నిశలు కష్టపడుతున్నారని తెలిపారు. వారికి ఎంత చేసిన తక్కువేనని అన్నారు. పారిశుద్ధ కార్మికులను గౌరవించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వీరందరిపై మల్లికార్జున స్వామి కామాక్షితాయి అమ్మవార్ల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆయన కోవూరు నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామస్తులు పుట్టా దంపతులకు ఘనంగా సత్కారం చేశారు

## స్వర్ణ నరసరావుపేట 2047 డిసెంబర్ 2025 బులెటిన్ ఆవిష్కరణ

నరసరావుపేట జనవరి 1: నరసరావుపేట నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి లక్ష్యాలతో పాటు గత నెలలో అమలు చేసిన ప్రజాహిత కార్యక్రమాలను ప్రతిబింబించే స్వర్ణ నరసరావుపేట 2047 డిసెంబర్ 2025 బులెటిన్ ను నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు అధికారికంగా గురువారం నాడు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం నరసరావుపేట నియోజకవర్గ ప్రత్యేక అధికారి మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి కె. మధులత ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గ అభివృద్ధి ప్రణాళిక యంగ్ ప్రొఫెషనల్ పి. వెంకటరావు తో పాటు అభివృద్ధి కార్యాచరణ ప్రణాళిక విభాగానికి చెందిన బృంద సభ్యులు పాల్గొన్నారు.నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యాల సాధనలో యువ నిపుణుల పాత్ర ఎంతో కీలకమని ఈ సందర్భంగా శాసనసభ్యులు పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు సుస్థిరమైన అభివృద్ధి అందించడమే లక్ష్యంగా సమిష్టి కృషితో ముందుకు సాగుతున్నట్లు అయన తెలిపారు.





## వై రుద్ర గౌడ్ ఇంట 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు వెల్లువ

ఎమ్మిగనూరు జనవరి 01 ఎమ్మిగనూరు పట్టణంలో వీరశైలి లింగాయత్ వై రుద్ర గౌడ్ ఇంటి వద్ద నూతన సంవత్సర వేడుకలు సందడి వాతావరణం నెలకొంది పెద్ద ఎత్తున కార్యకర్తలు నాయకులు అధికారులు అన అధికారులు వ్యాపారస్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని పూల మాలలతో శాలవాలతో సన్మానించి పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వై రుద్రగౌడ్ మాట్లాడుతూ ప్రజలందరూ 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు ఈ ఏడాది సుఖసంతోషాలతో ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు భారీ ఎత్తున గుడికల్ గ్రామం నుండి వచ్చిన కార్యకర్తలు నాయకులు పెద్దలు యువకులు.అందరకు శు భాకాంక్షలు తెలిపారు

## రైలు కిందపడి గుర్తుతెలియని వ్యక్తి మృతి.

.తెనాలి జిల్లా ఇన్చార్జ్ రేపల్లె న్యూస్..01.01.26 తెనాలి నుండి రేపల్లె వెళ్ళు పాసింజర్, తెనాలి వేమూరు రైల్వే స్టేషన్ ల మధ్యలో కిలోమీటర్ నెంబర్ 10/22-24 మధ్య గుర్తు తెలియని సుమారు 40-45 సంవత్సరం ల వయస్సు గల మగవ్యక్తి రైలుబండి క్రింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం అందగా, రేపల్లె అవుట్ పోస్ట్ హెడ్ కానిస్టేబుల్ వేణు మంగాధరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు, మృతుని ఆచూకీ తెలిసిన వారు 99485 17274 ఈ నెంబర్ కి తెలుప వల్సిందిగా తెలియజేయుటమైనది..



## కేంద్ర,రాష్ట్ర మంత్రులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే ఎంజీఆర్



పాతపట్నం రిపోర్టర్ జనవరి 01శ్రీకాకుళం జిల్లా టైగర్స్ కేంద్ర విమానయాన శాఖ మంత్రి "కింజరాపు రామ్మోహన్ నాయుడు రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు "కింజరాపు అచ్చెంనాయుడు తమ స్వగ్రామం నిమ్మాడలో కలిసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేసిన పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు

## గుడికల్ గ్రామంలో నూతన సంవత్సర ప్రార్ధన వేడుకలు

ఎమ్మిగనూరు జనవరి 01 న్యూస్మండల పరిధిలో గుడికల్ గ్రామంలో జనవరి 2026 సంవత్సరం వేడుకలు జరుపుకుంటు సంఘ కాపరి. సుందర్ సింగ్ సంఘ పెద్దలు.ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ ప్రార్ధన కూడికలో.ముఖ్యప్రసంగికుడిగా దైవజనులు జూలకల్లు ఇమ్మానియేల్. హాజరై దేవుని మందిరానికి వచ్చిన వారికి సందేశాన్ని తెలియజేశారు పాపులను రక్షించుటకు కఠినే కృప రక్షణ సమాధానం ఒకరి నోకరి ఆనందంతో ఉండాలని ఆ దేవుడు నీ మందిరములో అందరూ చేరుకొని! లో ప్రార్ధిస్తూ 2026 నూతన సంవత్సరం మనకందరికి ఆ దేవుని కృప ఆయన సెలవిచ్చి యున్నాడని తెలిపారు ఈ ప్రార్ధన కూడికలో సంఘ కాపరి. సతీమణి వారి కుటుంబ సభ్యులు సంఘ పెద్దలు విశ్వాసులు మహిళలు పురుషులు యవనసులు వృద్ధులు పిల్లలు ప్రార్ధన మందిరంలో పెద్ద ఎత్తున ప్రార్ధనకు హాజరైనారు అందరికీ దేవుని ఆశీర్వాదం ఉండాలని సుందర్ సింగ్ ప్రార్ధన చేసి శుభాకాంక్షలు తెలియజేసారు







## కె.ఆర్.మురహర రెడ్డి ఇంట 2026.నూతన సంవత్సర సందడి



ఎమ్మిగనూర్ జనవరి 01 ఎమ్మిగనూరు లో కే. ఆర్ మురహర్ రెడ్డి ఇంటి వద్ద నూతన సంవత్సర వేడుకలు సందడి వాతావరణం నెలకొంది పెద్ద ఎత్తున కార్యకర్తలు నాయకులు అధికారులు అనధికారులు వ్యాపారస్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని పూలమాలలుతో బొక్కలను అందించి శాలవాలతో సన్మానించి పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా కె.ఆర్ మురహర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ ఈ ఏడాది సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు

## గురు రాజ్ దేశాయికు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు వెల్లువ

ఎమ్మిగనర్ జనవరి 1 న్యూస్నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మిగనూరు అసెంబ్లి నందవరం మండలకేంద్రం దేశాయ్ నెట్వర్క్.బిజెపికార్యలయంలో బిజెపి నేత గురురాజ్ దేశాయ్ కి తండోప తండాలుగా అభిమానులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు, దేశాయ్ యూత్ సభ్యులు అధికసంఖ్యలొ గజమాలలు పూలమాలలు శాలువాలతో ఘనంగా నూతన సంవత్సర శు భాకంక్షాలు తెలిపారు. గురు రాజ్ దేశాయ్ మాట్లాడుతూ ప్రజలందరూకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు ఈ ఏడాది సుఖసంతోషాలతో ఆ దేవుడు మనకందరికీ మంచి జరగాలని ప్రార్థిస్తూ అందరూ ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు భారీ ఎత్తున నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు





## ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఇంటా.. 2026 నూతన సంవత్సర సందడి

### పెద్ద ఎత్తున శుభాకాంక్షలు వెల్లువ

ఎమ్మిగనూరు జనవరి 01 న్యూస్ ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయ నాగేశ్వర్ రెడ్డి ఇంటి వద్ద 2026 నూతన సంవత్సర వేడుకలు సందడి వాతావరణం నెలకొంది. ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డికి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపేందుకు ఎమ్మిగనూరు నియోజకవర్గం నుండి టిడిపి నాయకులు కార్యకర్తలు, అధికారులు అనధికారులు వ్యాపారస్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని పూలమాలలు బొక్కేలను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ ఈ ఏడాది సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.





## వై పురుషోత్తంగౌడ్ఇంట 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు వెల్లువ



ఎమ్మిగనూరు జనవరి 01 ఎమ్మిగనూరు పట్టణంలో వీరశైలి లింగాయత్ వై పురుషోత్తం గౌడ్ ఇంటి వద్ద నూతన సంవత్సర వేడుకలు సందడి వాతావరణం నెలకొంది పెద్ద ఎత్తున కార్యకర్తలు నాయకులు అధికారులు అన అధికారులు వ్యాపారస్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని పూల మాలలతో శాలవాలతో సన్మానించి పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వై పురుషోత్తం గౌడ్ మాట్లాడుతూ ప్రజలందరూ 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు ఈ ఏడాది సుఖసంతోషాలతో ఆ దేవుడు మనకందరికీ మంచి జరగాలని కోరుతూ ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు భారీ ఎత్తున గుడికల్ గ్రామం నుండి వచ్చిన కార్యకర్తలు నాయకులు పెద్దలు యువకులు.అందరకు శుభాకాంక్షలు తెలిపారు

# గుడ్లూరులో ఘనంగా నూతన సంవత్సర దినోత్సవ వేడుకలు













గుడ్లూరు :మండల కేంద్రమైన గుడ్లూరు ఎంపీడీవో కార్యాలయంలో నూతన సంవత్సర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో కేక్ కట్ చేసి నూతన సంవత్సరంలో అభివృద్ధి జరగాలని ఆకాంక్షించారు. సిబ్బంది తొలుత ఎంపీపీ పులి రమేష్ ను శాలువాతో సత్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఎంపీడీవోను ఎంపీపీ రమేష్, ఘనిపినేని వెంకటేశ్వర్లు సత్కరించారు. తరువాత ఒక్కొక్కరుగా పలువురు ప్రజాప్రతినిధులు రాజకీయ పార్టీల నాయకులు, కార్యాలయ సిబ్బంది స్వీట్లు పంపిణీ చేసి ఎంపీడీవోను శాలువాతో సత్కరించి ఈ నూతన సంవత్సరం అభివృద్ధిలో పరుగులు పెట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఉన్నం వెంకటేశ్వర్లు, దామా వెంకటేశ్వర్లు, మండలం తెలుగు మహిళా అధ్యక్షురాలు జొన్నలగడ్డ రమణమ్మ, మేకల మాల్యాద్రి, రామ్మూర్తి రెడ్డి, సర్పంచ్ పాలకిర్తి శంకర్ ,పాలకీర్తి బ్రహ్మయ్య, పువ్వాడి వేణు, మేకపోతుల రాఘవులు, చిత్తారి మల్లికార్జున, చిత్తారి శ్రీనివాసులు, చెన్నారెడ్డి మహేష్, జనసేన మండల పార్టీ అధ్యక్షులు సన్నీశెట్టి గిరిబాబు, వైసీపీ నాయకులు ఘనిపినేని వెంకటేశ్వర్లు, పాజర్ల సర్పంచ్ పా వెంకటేశ్వర్లు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది ఏవో కల్పన, డిప్యూటీ ఎంపీడీవో విజయభాస్కర్, సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు, జూనియర్ అసిస్టెంట్ ప్రహల్లాద, ఏపీ వెంకటేశ్వర్లు, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, డిజిటల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు. గుడ్లూరు గ్రామ టిడిపి నాయకులు ఉన్నం వెంకటేశ్వర్లు, దామా వెంకటేశ్వర్లు, జొన్నలగడ్డ రమణమ్మ, మేకల మాల్యాద్రి కుర్ర సూర్యనారాయణ, పొదిలి వెంకటేశ్వర్లు , జనసేన అధ్యక్షుడు సన్నీశెట్టి గిరిబాబు తదితరులు గుడ్లూరు తహసిల్దార్ బాలకిషోర్ ను, గుడ్లూరు సిఐ మంగారావు,గుడ్లూరు ఎస్సై వెంకట్రావులను శాలువాలతో సత్కరించి నూతన సంవత్సర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.



# బాల్య వివాహ నిషేధ చట్టాలపై విద్యార్థులకు అవగాహన.

కడియం బాల్యవివాహ నిషేధ చట్టం ప్రకారం అమ్మాయికి 18 అబ్బాయికి 21 సంవత్సరాల వయసు నిండకుండా వివాహం చేస్తే అది బాల్య వివాహం అవుతుందని, బాల్య వివాహాన్ని చేసినా, సహకరించినా, ప్రయత్నించినా వారిపై చట్టం ప్రకారం రెండు సంవత్సరాలు జైలు శిక్ష లేదా లక్ష రూపాయల జరిమానా లేదా రెండూ విధించడం జరుగుతుందనీ మహిళాన్యాయవాది అందుకూరి బిన్నీ సంజు తెలిపారు. అలాగే బాలలపై లైంగిక వేధింపుల నిర్మూలన వ్యతిరేక చట్టం గురించి వివరించారు. బాల్యవివాహాలు, బాలలపై వేధింపులు జరుగుతున్నట్టు తెలిస్తే 1098, 100, 112 నెంబర్లకు సమాచారం అందించాలని న్యాయవాది బిన్నీసంజు తెలిపారు. బాల్ వివాహ్ ముక్త్ భారత్ 100 రోజుల ప్రచార కార్యక్రమంలో భాగంగా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ , జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో, మండలంలోని ఏడిద, కేశవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో బాలికలకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఐసిడిఎస్ సిడిపిఓ యు.పూర్ణిమ మాట్లాడుతూ బాల్యవివాహం వద్దని, బాగా చదువుకోవాలని తెలిపారు. బాలల హక్కుల గురించి వివరించి, హక్కులను వినియోగించుకుంటూ ముందుకు సాగాలని తెలిపారు. అనంతరం విద్యార్థులతో బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ ను నిర్మించాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పారాలీగల్ వాలంటీర్ అన్నందేవుల సూర్యచంద్రరావు, అంగన్వాడి సూపర్ వైజర్లు సిహెచ్. శ్రీదేవి, పి. సునీత, మహిళా కార్యదర్శులు శ్యామల గౌరీ, గౌరీ కళ్యాణి పాల్గొన్నారు

# దివ్యాంగ విద్యార్థుల సమక్షంలో దేవళ్ళ భాస్కర్ రావు పుట్టినరోజు వేడుక




కందుకూరు, :కందుకూరు పట్టణ జనసేన నాయకులు దారం పవన్ కుమార్ ఆధ్వర్యంలో పవన్ కల్యాణ్ ఆశయాలు జనసేన పార్టీ సిద్ధాంతాలు కొనసాగేలా కందుకూరు నియోజకవర్గ జనసేన నాయకులు దేవళ్ళ భాస్కర్ రావు పుట్టిన రోజు సందర్భంగా కందుకూరు పట్టణం కోవూరు రోడ్డు లోని మానసిక వికలాంగుల విద్యార్థుల సమక్షంలో భాస్కర్ రావు పుట్టిన రోజు వేడుకలను కేక్ కట్ చేసి పట్టణ జనసేన నాయకులు దారం పవన్ కుమార్ ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పవన్ కుమార్ తన సందేశాన్ని ఇస్తూ మెగా అభిమాని అయిన దేవళ్ళ భాస్కర్ రావు తన రాజకీయ ప్రస్థానాన్ని పవన్ కల్యాణ్ ని కలిసి జనసేన కండువా వేసుకుని మొదలు పెట్టారు. తర్వాత తన వంతు సేవా కార్యక్రమాలు తో కందుకూరు నియోజకవర్గంలో పార్టీ ఉనికి కోసం సహకరిస్తూ గుడ్లూరు ఉలవపాడు మండలాల్లో జనసేన జెండా ఆవిష్కరణలు తో పార్టీ బలోపేతం కోసం కృషి చేశారు. అలాగే నిన్నటి సార్వత్రిక ఎన్నికల్లో కందుకూరు నియోజకవర్గంలో కూటమి విజయానికి తన వంతు కృషి చేశారు. అందుకు ప్రతిగా రాష్ట్ర వడ్డెర వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన సంగతి తెలిసిందే. ఈరోజు ఆయన పుట్టిన రోజు సందర్భంగా కందుకూరు పట్టణం లో మానసిక వికలాంగుల విద్యార్థులకు సాయంత్రం భోజన వసతి ఏర్పాటు చేయడం జరిగింది. కపటం తెలియని ఈ చిన్నారుల సమక్షంలో భాస్కర్ రావు పుట్టిన రోజు జరుపుకోవడం ఆయన దాతృత్వానికి నిదర్శనం. ఇలాంటి సేవా కార్యక్రమాలు తో పాటు పార్టీ అధిష్టానం సూచనల మేరకు పట్టణంలో జనసేన బలోపేతం కోసం నా వంతు కృషి బలంగా ఉంటుందని పవన్ కుమార్ ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# కావలి ముసునూరు టీడీపీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

**ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి ఘన సన్మానం, కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న టిడిపి నాయకులు..**




కావలి, నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కావలి పట్టణం ముసునూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి కి టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అధికారులు ఘనంగా సన్మానం నిర్వహించారు.వేడుకలలో భాగంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి కేక్ కట్ చేయగా, పార్టీ నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నినాదాలు, హర్షాతిరేకాలతో టీడీపీ కార్యాలయం సందడి వాతావరణంతో మార్మోగింది. నూతన సంవత్సరం పార్టీకి, కావలి నియోజకవర్గానికి మరింత అభివృద్ధిని తీసుకురావాలని నాయకులు ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్ బాబు "పార్టీ నాయకులు, కార్యకర్తల అండతోనే ప్రజల కోసం నిరంతరం పని చేయగలుగుతున్నాం. నూతన సంవత్సరం కావలి ప్రజలకు శుభఫలితాలు తీసుకురావాలి" అని అన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు, వార్డు అధ్యక్షులు, స్థానికప్రజాప్రతినిధులు, అధికారులు, యువ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. ముసునూరు టీడీపీ కార్యాలయం నూతన సంవత్సర వేళ పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.

# వైయస్సార్సీపి కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు.

**.-వైయస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు -ఇంచార్జి దద్దాలకు శుభాకాంక్షలు...**



కనిగిరి టౌన్, :స్థానిక పార్టీ కార్యాలయంలో కనిగిరి నియోజకవర్గం వైయస్ఆర్సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సరరం వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. నూతన సంవత్సరంలో అడుగుపెడుతున్న శుభ సందర్భంగా తమ అభిమాన నాయకుడు దద్దాల నారాయణ యాదవ్ కు,నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసేందుకు నియోజకవర్గం నలుమూలల నుంచి ప్రజలు, పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతనోత్సాహంతో పోటీపడి మరీ శుభాకాంక్షలు తెలిపారు. జై జగన్, జై దద్దాల అంటూ నినాదాలతో.పార్టీ కార్యాలయం జనసంద్రంలా మారింది.ఈ సందర్భంగా నూతన సంవత్సర భారీ కేక్ కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు.బీటీఏ, వైయస్ఆర్ టీఏ,ఏపీటీఎఫ్,హెచ్ఎంటీవీ, వార్త మరియు వివిధ సంఘాల క్యాలెండర్లను ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆవిష్కరించారు.2026 నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తున్నట్ల దద్దాల నారాయణ పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో అబ్దుల్ గఫార్, మడతల కస్తూరి రెడ్డి, గుంటక తిరుపతి రెడ్డి, గంగసాని హుస్సేన్ రెడ్డి,పాలగుల్ల మల్లికార్జున రెడ్డి, గోపవరపు బొర్రారెడ్డి,యక్కంటి శ్రీనివాసుల రెడ్డి, గాయం బలరామిరెడ్డి,కల్లూరి రామిరెడ్డి,ఓకే రెడ్డి,పులి శాంతి, తమ్మినేని సుజాత, ఆవుల భాస్కర్ రెడ్డి,గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, చింతగుంట్ల సాల్మన్ రాజు,అయిమొల్ల నాగమణి, కస్తాల బేబీ,ఓరుగంటి పద్మావతి,పందిటి వెంకటలక్ష్మి,సిరుప గోవర్ధన్ రెడ్డి, గట్ల విజయభాస్కర్ రెడ్డి,డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, డాక్టర్ షేక్ రసూల్, షేక్ గయాజ్,రామనబోయిన శ్రీనివాసులు, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, మూలే గోపాల్ రెడ్డి, ముల్లంగి శ్రీహరి రెడ్డి, దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి, మితికాల గురవయ్య, మన్నేపల్లి పెద్దన్న, బత్తుల దేవరాజు,యర్రంరెడ్డి మోహన్ రెడ్డి, పరిమి వెంకట్రావు చౌదరి, రేగుల బాలయ్య చౌదరి,పరిమి వెంకటేశ్వర్ల చౌదరి, శ్రీకాంత్ చౌదరి, భూమిరెడ్డి కొండారెడ్డి,మేకల మాల్యాద్రి, శీలం సుదర్శన్,గూడూరి అబ్రహం లింకన్, చింతం శ్రీను, రాచపూడి మాణిక్యాల రావు,కస్తాల బాలాజీ,శ్యామల సాంబిరెడ్డి, ఇట్టెం కృష్ణ, కలికాయ నారాయణ, మల్లెల వెలుగొండయ్య,ఎలిక నారాయణ, మేడం ఆదినారాయణ రెడ్డి, కాకర్ల వెంకటేశ్వర్లు, పల్నాటి భాస్కర్ రెడ్డి, కుప్పనబోయిన వెంకటరామయ్య, తాతపూడి సురేష్, తాతపూడి నాని,జొన్నలగడ్డ గోవిందయ్య, శ్రీరామ శ్రీనివాసులు, ఎలిక అచ్చయ్య, మన్నెం మాధవ, బారా షరీఫ్, ఆరిఫ్, చింతలపూడి మల్లికార్జున, సైకం ఏడుకొండలు రెడ్డి,ముద్దా బాబు, నేలపాటి చిట్టి బాబు,మేడబోయిన అటేలయ్య, మరియు కౌన్సిల్లర్లు,సర్పంచ్ లు, ఎంపీటీసీలు,రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం, మండల, గ్రామస్థాయి వివిధ అనుబంధ విభాగాల సభ్యుల తో పాటు పార్టీ, నాయకులు, కార్యకర్తలు భారీగా వచ్చి పుష్పగుచ్చాలు అందజేసి,దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు

# వైయస్ఆర్సీపీ జిల్లా పార్టీ అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఇంచార్జి దద్దాల..



కనిగిరి టౌన్, :వైయస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షులు, దర్శి శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ని, మరియు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ ని, దర్శిలో వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందజేసి,దుశ్శాలువతో ఘనంగా సన్మానించి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసిన కనిగిరి నియోజకవర్గం వైయస్ఆర్సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ .ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గుంటక తిరుపతి రెడ్డి, మడతల కస్తూరి రెడ్డి, గంగసాని హుస్సేన్ రెడ్డి,గోపవరపు బొర్రారెడ్డి, ఓకే రెడ్డి, గట్ల విజయభాస్కర్ రెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి,కలికనారాయణ, శ్రీరామ శ్రీనివాసులు,సైకం ఏడుకొండలు రెడ్డి,రామనబోయిన శ్రీనివాసులు,డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి,దాదిరెడ్డి మాలకొండారెడ్డి,ముల్లంగి శ్రీహరిరెడ్డి, శ్యామల సాంబిరెడ్డి,మిట్టా రమేష్ రెడ్డి,ఎలిక అచ్చయ్య,మన్నెం మాధవ, నాగి రసూల్, షేక్ ఆరీఫ్,సంగటి మహేంద్ర రెడ్డి, మర్రి రాజు, మితికాల వెంకట్, ఈర్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు..



# కడియంకు బెస్ట్ పోలీస్ స్టేషన్ అవార్డు.

కడియం్డియం పోలీస్ స్టేషన్‌కు బెస్ట్ పోలీస్ స్టేషన్ అవార్డు లభించింది. ఈ అవార్డును కడియం సి.ఐ అల్లు వెంకటేశ్వరరావు జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ చేతుల మీదుగా బుధవారం అందుకున్నారు. చట్టవ్యవస్థ పరిరక్షణ, నేరాల నియంత్రణ, సత్వర కేసుల పరిష్కారం, ప్రజలకు సకాలంలో సేవలు అందించడం, పోలీస్ స్టేషన్ పనితీరులో మెరుగుదల వంటి అంశాల్లో కడియం పోలీస్ స్టేషన్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు ఈ అవార్డుకు ఎంపికైనట్లు సిఐ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ కడియం పోలీస్ సిబ్బంది క్రమశిక్షణతో, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ ప్రజల విశ్వాసాన్ని పొందుతున్నారని భవిష్యత్తులో కూడా ఇదే స్థాయిలో సేవలు అందిస్తూ మరిన్ని విజయాలు సాధించాలని సూచిస్తూ అభినందించినట్లు సిఐ పేర్కొన్నారు.

## ఎం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



కందుకూరు, కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జనవరి 4వ తేదీ ఆదివారం కందుకూరు పట్టణంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించబడుతుంది. కందుకూరు పట్టణంలోని ప్రభుత్వ బాలుర హైస్కూల్ ఆవరణలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఉచిత కంటి వైద్య శిబిరం జరుగుతుంది. ప్రముఖ కంటి హాస్పిటల్ గుంటూరు పెదకాకాని శంకర నేత్రాలయ ఆధ్వర్యంలో డాక్టర్లు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తారు. కంటి ఆపరేషన్లు అవసరమైన వారిని పెదకాకాని ఆసుపత్రికి తీసుకువెళ్లి కంటి ఆపరేషన్లు చేయిస్తారు. కావున కంటి జబ్బులతో బాధపడేవారు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కందుకూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి కోరుతున్నారు



## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపిన ఉన్నం కొండలరావు

కందుకూరు, :కందుకూరు పట్టణంలోని అన్న క్యాంటీన్ చైర్మన్ గా 25 వా వార్డ్ టిడిపి నాయకులు ఉన్నం కొండలరావును నియమిస్తూ ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఉన్నం కొండలరావు, గురువారం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుని మర్యాదపూర్వకంగా కలిశారు. తనకు చైర్మన్ పదవి రావడానికి సహకరించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా అన్న క్యాంటీన్ లో ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్ర వాతావరణం ఉండేలా నిరంతరం జాగ్రత్తలు తీసుకోవాలని కొండలరావుకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో దామా మల్లేశ్వరరావు, అన్న క్యాంటీన్ కమిటీ సభ్యులు కాకుమాని ప్రవీణ్ పాల్గొన్నారు

## దాడికి గురైన వారిని పరామర్శించిన అళహరి సుధాకర్

కావలి, :డిసెంబర్ 31 వ తేదీ రాత్రి కావలి రూరల్



మండలం, రామచంద్రాపురం గ్రామములో అదే గ్రామానికి చెందిన వారు దాడిచేసారని తెలిసి గాయపడిన రాంబాబు, రమేష్ , బుజ్జయ్య, మరియు మహిళలను కావలి ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న వారిని నాయకులతో కలిసి పరామర్శించిన కావలి జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి అళహరి సుధాకర్ . సుధాకర్ కావలి రూరల్ సి ఐ తో మాట్లాడి దీనిపై విచారణ జరిపి దోషులపై చర్యలు తీసుకొని మళ్ళీ ఇలాంటి రౌడీ ఇజమ్ జరగకుండా చూడాలని తెలిపారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు పొబ్బా సాయి, మస్తాన్, శ్రీను, రవి, కోడింగారి శ్రీను, మునిస్వామి, వెంకయ్య, వెంకీ, బాలు తదితరులు పాల్గొన్నారు.



## నూతన సంవత్సర వేడుకల్లో కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ప్రజల శ్రేయస్సు కోసం ప్రత్యేక ప్రార్ధనలు..

**-చర్చిలకు నూతన సంవత్సరం కేక్ అందజేసిన టీడీపీ 19వ వార్డు ఇంచార్జ్ ఏగూరి చంద్రశేఖర్..**

కావలి, ;నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కావలి పట్టణంలో ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆశీస్సులతో,కావలి పట్టణ 19వ వార్డు ఇంచార్జ్, నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏగూరి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వార్డులోని చర్చిలకు నూతన సంవత్సర కేకును అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించగా, కావలి ప్రజలు సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా, శాంతియుతంగా ఉండాలని, పట్టణ అభివృద్ధి మరింత వేగవంతం కావాలని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తరఫున ప్రార్థనలు చేశారు. నూతన సంవత్సరం ప్రతి కుటుంబానికి ఆనందాన్ని, శుభఫలితాలను తీసుకురావాలని ఆకాంక్షించారు. ఏగూరి చంద్రశేఖర్ మాట్లాడుతూ,"మతాలకు అతీతంగా ప్రజలందరూ ఐక్యంగా ఉండాలి. కావలి పట్టణం అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారు. ఆయన ఆశీస్సులతోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహించాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో 19వ వార్డు నాయకులు, చర్చిల పాస్టర్లు, స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, విశ్వాసులు పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు పరస్పరం తెలుపుకున్నారు..

## మంత్రాలయంలో భక్తి పరవశమైన పల్లకి సేవలో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి

**కావలి ప్రజల సంక్షేమం కోసం శ్రీ రాఘవేంద్ర స్వామిని ప్రార్థించిన ఎమ్మెల్యే.**

జనవరి01..కావలి, ;కర్నూలు జిల్లా మంత్రాలయంలోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రమైన శ్రీ రాఘవేంద్ర స్వామి దేవస్థానంలో గురువారం ఘనంగా నిర్వహించిన పవిత్ర పల్లకి సేవా కార్యక్రమంలో కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. శ్రీ రాఘవేంద్ర స్వామి సన్నిధిలో అత్యంత వైభవంగా జరిగిన ఈ పల్లకి సేవ భక్తుల మంత్రోచ్ఛారణలు, భజనల మధ్య ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి స్వామివారి పల్లకిని భక్తులతో కలిసి మోసే సేవలో పాల్గొనడంతో దేవస్థానం పరిసరాలు భక్తి పారవశ్యంతో మార్మోగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామివారి సన్నిధిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి,కావలి నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా, శాంతియుతంగా జీవించాలని, నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధి సాధించాలని స్వామివారి కృప ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా ప్రార్థించారు. పల్లకి సేవ అనంతరం శ్రీ రాఘవేంద్ర స్వామివారి ఆశీస్సులు స్వీకరించిన ఎమ్మెల్యే, ఈ పవిత్ర అనుభూతి తనకు ఎంతో ఆత్మసంతృప్తిని ఇచ్చిందని తెలిపారు. నూతన సంవత్సర ఆరంభంలో స్వామివారి దర్శనం, సేవలోపాల్గొనడం శుభ సూచకమని పేర్కొన్నారు. ఈ పల్లకి సేవా కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి దర్శనం చేసుకున్నారు..



## ప్రకాశం కలెక్టర్ ను కలిసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు


ఒంగోలు, :ప్రకాశం జిల్లా కలెక్టర్ పి. రాజాబాబుని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గురువారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిశారు. కందుకూరు నియోజకవర్గం తిరిగి ప్రకాశం జిల్లాలో కలిసిన సందర్భంగా, కలెక్టర్ ను కలిసి శాలువాతో సత్కరించారు. కందుకూరు నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు, బెజవాడ ప్రసాద్ పాల్గొన్నారు



## కందుకూరు పట్టణ శ్రీ అంకమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు, వైసీపీ కార్యాలయంలో ఘనంగా జరిగిన నూతన సంవత్సర వేడుకలు

**- నూతన సంవత్సర కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన బుర్రా మధుసూదన్ యాదవ్**









కందుకూరు : కందుకూరు పట్టణ శ్రీ అంకమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కందుకూరు నియోజకవర్గ ప్రజలపై ఆ అంకమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుని ఈ కొత్త సంవత్సరంలో కందుకూరు నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకుంటూ కందుకూరు నియోజకవర్గంలోని వైసీపీ కార్యాలయంలో నూతన సంవత్సరం సందర్భంగా మాజీ శాసనసభ్యులు వైసిపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ఘనంగా వేడుకలను నిర్వహించడం జరిగినది. నియోజకవర్గ వ్యాప్తంగా వైసిపి శ్రేణులు ప్రతి గ్రామము నుండి స్వచ్ఛందంగా తరలివచ్చి బుర్రా మధుసూదన్ యాదవ్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా దృశ్యాలవాతో సన్మానం చేస్తూ పూల గుత్తులను అందిస్తూ మిఠాయిలు పంచుకుంటూ నూతన సంవత్సర వేడుకలను ప్రజలందరి సమక్షంలో ఘనంగా జరుపుకున్నారు . ముందుగా బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలందరికీ ఈ నూతన సంవత్సర శుభములు, వెలుగులు నియోజకవర్గ ప్రజల జీవితాల్లో నిండాలని ఆకాంక్షిస్తున్నానని ప్రజలందరూ నూతన సంవత్సరములో ఆయురారోగ్యాలతోటి అష్టైశ్వర్యాలతోటి సుఖసంతోషాలతోటి జీవించాలని మనసారా కోరుకుంటున్నానని నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం భారీ నూతన సంవత్సర కేకును వైయస్సార్ కుటుంబ సభ్యుల సమక్షంలో కట్ చేసి విచ్చేసిన సభ్యులందరికీ పంపిణీ చేయించారు. నియోజకవర్గంలో నలుమూలల నుండి తనకు శుభాకాంక్షలు తెలియజేయటానికి విచ్చేసిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులకు బుర్రా మధుసూదన్ యాదవ్ పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని ప్రేమపూర్వకంగా ఆహ్వానించి నూతన సంవత్సర సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రేమవిందు అందరితో పంచుకుని న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## యూ టి ఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు




కందుకూరు, ఐక్య ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్, డైరీని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు టిడిపి కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ నాయకులు, సభ్యులు, ఉపాధ్యాయులందరికీ 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరంలో చేపట్టే ప్రతి పని విజయవంతం కావాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా యుటిఎఫ్ అధ్యక్షుడు కిలారి వెంకటేశ్వర్లు, కందుకూరు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దామా కొండపనాయుడు, చిత్తారి వెంకటేశ్వర్లు, వలేటివారిపాలెం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మన్నం మాధవరావు , సతీష్, పొన్నలూరు అధ్యక్షులు ఉన్నం వెంకటరావు, నాయకులు జి. రామకృష్ణ, కాట్రగడ్డ శ్రీను, గొర్రెపాటి మధు, మక్కెన రమేష్ , రావెళ్ళ సుధాకర్, ఎం. కోటేశ్వరరావు, పొన్నగంటి వెంకటేశ్వర్లు, వలేటి రవి , కూరపాటి రమేష్ , ఎం. సుధాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.



# ఫంకి బ్యూటీ డిమాండ్ బాగుంది..!



మాస్ కా దాస్ విశ్వక్ సేన్ అనుదీప్ కెవి కాంబినేషన్ లో వస్తున్న ఫంకీ సినిమాలో హీరోయిన్ గా నటిస్తుంది డ్రాగన్ బ్యూటీ కయదు లోహర్. అంతకుముందు తెలుగులో శ్రీవిష్ణు? తో అల్లూరి సినిమా చేసిన ఈ అమ్మడు ఆ టైంలో సరిగా రిజిస్టర్ అవ్వలేదు కానీ డ్రాగన్ సినిమాలో అమ్మడి యాక్టింగ్ గ్లామర్ చూసి తెలుగు యువత కూడా ఫిదా అయ్యారు. అప్పటి నుంచి సోషల్ మీడియాలో కయదుకి విపరీతమైన ఫాలోయింగ్ పెరిగింది. ఐతే తెలుగులో మళ్లీ విశ్వక్ సినిమాతో తన లక్ టెస్ట్ చేసుకుంటుంది అమ్మడు. ఫంకీ సినిమా రిలీజ్ అవ్వకముందే.. ఫంకీ సినిమాలో విశ్వక్ తో జత కడుతున్న కయదు లోహార్ ఈ సినిమాతో మరోసారి తెలుగు ఆడియన్స్ ని తన టాలెంట్ తో మెప్పించాలని చూస్తుంది. ఐతే ఫంకీ సినిమా రిలీజ్ కాకముందే కయదు లోహార్ కి మరిన్ని ఆఫర్లు వస్తున్నాయని తెలుస్తుంది. ఇప్పటికే రెండు సినిమాలకు అమ్మడు సైన్ చేసిందట. త్వరలోనే ఆ సినిమాల అనౌన్స్ మెంట్ వస్తాయని తెలుస్తుంది. ఫంకీ లో నిర్మాత కూతురిగా తన తండ్రి డబ్బుని ఆదా చేయాలనే పాత్రలో నటిస్తుంది కయదు లోహార్. ఈ సినిమాలో ఆమె రోల్ మరోసారి తెలుగు ఆడియన్స్ ని ఫిదా అయ్యేలా చేస్తుందని అంటున్నారు. విశ్వక్ సేన్ సినిమా ఫంకీతో ఫిబ్రవరి వాలెంటైన్ వీక్ లో ప్రేక్షకుల ముందుకు వస్తుంది అమ్మడు. చాలా తక్కువ మందికి గ్లామర్ తో పాటు యాక్టింగ్ లో కూడా మార్కులు పడతాయి. డ్రాగన్ లో తన రోల్ తో అటు యాక్టింగ్ తో ఇంప్రెస్ చేస్తూనే తన గ్లామర్ తో ఆకట్టుకుంది కయదు. అందుకే అమ్మడికి తెలుగు, తమిళ భాషల్లో వరుస అవకాశాలు వస్తున్నాయి. తెలుగులో అమ్మడు బిజీ.. ఎలాగు విశ్వక్ సినిమా తర్వాత తెలుగులో అమ్మడు బిజీ అవ్వడం గ్యారెంటీ అని తెలుస్తుంది. యువ హీరోలు కూడా కయదు తో జత కట్టేందుకు ఆసక్తిగా ఉన్నారు. ఈమధ్య కాలంలో సోషల్ మీడియాలో ఎక్కువ డిస్కషన్ జరిగిన హీరోయిన్ గా కయదు లోహర్ కి మంచి క్రేజ్ ఏర్పడింది. తప్పకుండా అమ్మడికి తెలుగులో స్టార్ స్టేటస్ వచ్చినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు. విశ్వక్ సినిమాలో హీరోయిన్స్ కి బలమైన పాత్రలు పడతాయి. అనుదీప్ సినిమా కాబట్టి ఫంకీ సినిమాలో కయదు పాత్ర కచ్చితంగా ఆడియన్స్ కి ఇంప్రెస్ చేస్తుందని అనిపిస్తుంది. అల్లూరి తర్వాత డ్రాగన్ తో హిట్ కొట్టి మళ్లీ ఫంకీతో రీ ఎంట్రీ ఇస్తున్న కయదుకి ఈ సినిమా ఎలాంటి రిజల్ట్ ఇస్తుందో చూడాలి. సినిమాలే కాదు కయదు సోషల్ మీడియా ఫోటో షూట్స్ కూడా సూపర్ హైప్ తెచ్చుకుంటున్నాయి. డ్రాగన్ లాంటి హిట్ తెలుగులో కూడా పడితే మాత్రం కయదుని ఆపడం ఎవరి వల్లా కాదనేలా పరిస్థితి ఉంటుంది




## యానిమల్ వైబ్స్ లో ప్రభాస్ కటౌట్

న్యూ ఇయర్ వేళ ప్రభాస్ ఫ్యాన్స్ కి సడన్ సర్ ప్రైజ్ ఇచ్చారు. సందీప్ రెడ్డి వంగా 'స్పిరిట్' ఫస్ట్ లుక్ చూస్తుంటే బాక్సాఫీస్ దగ్గర మరోసారి వైల్డ్ జాతర ఖాయం అనిపిస్తోంది. అయితే ఈ పోస్టర్ చూడగానే సగటు సినిమా లవర్ కి వెంటనే గుర్తొస్తున్న సినిమా 'యానిమల్'. అచ్చం సందీప్ వంగా మార్క్ ఇంటెన్సిటీ, ఆ రా నెస్ ఈ పోస్టర్ లో కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. ఫ్యాన్స్ అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ప్రభాస్ ని ఒక కొత్త కోణంలో చూపించాడు దర్శకుడు. ముఖ్యంగా 'యానిమల్' సినిమాలో రణబీర్ కపూర్ గాయాలతో, రక్తం మరకలతో, చేతిలో మందు బాటిల్ తో కనిపించే సీన్స్ ఎంత ఇంపాక్ట్ క్రియేట్ చేశాయో మనకు తెలుసు. ఇప్పుడు 'స్పిరిట్' లో ప్రభాస్ ని చూస్తుంటే అచ్చం అదే వైబ్ రిపీట్ అవుతున్నట్లు అనిపిస్తోంది. ప్రభాస్ వీపు నిండా గాయాలు, చేతికి కట్లు, చేతిలో మందు గ్లాస్.. పక్కన హీరోయిన్.. ఇవన్నీ చూస్తుంటే వంగా తన ఫేవరెట్ 'వైలెన్స్' ని ఇక్కడ కూడా కంటిన్యూ చేస్తున్నాడని స్పష్టంగా అర్థమవుతోంది. ఆజానుబాహుడి ఒంటి నిండా ఆ గాయాలు చూస్తుంటేనే గూస్ బంప్స్ వస్తున్నాయి. ఇక ఈ పోస్టర్ లో హీరోయిన్ త్రిప్తి డిమ్రి ప్రెజెన్స్ కూడా ఆసక్తికరంగా ఉంది. ప్రభాస్ సిగరెట్ ని ఆమె లైటర్ తో వెలిగిస్తున్న తీరు చూస్తుంటే, వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ కూడా చాలా బోల్డ్ గా, వైల్డ్ గా ఉండేలా ఉంది. యానిమల్ లో హీరోయిన్ల పాత్రలను డిజైన్ చేసిన తీరుకు, ఇప్పుడు స్పిరిట్ లో ఈ స్టిల్ కి దగ్గరి పోలికలు ఉన్నాయి. వైట్ అండ్ వైట్ లో ప్రభాస్, వైట్ శారీలో త్రృప్తి.. ఈ కాంట్రాస్ట్ వెనుక ఏదో బలమైన ఎమోషనల్ డ్రామా దాగి ఉందనిపిస్తోంది. నిజానికి ఇది ఒక పోలీస్ స్టోరీ అని సందీప్ ఎప్పుడో చెప్పాడు. కానీ ఈ పోస్టర్ లో ప్రభాస్ ని చూస్తుంటే ఒక సిన్సియర్ పోలీస్ లా కాకుండా, సిస్టమ్ ని ఎదిరించే రెబల్ లా, లేదా ఒక గ్యాంగ్ స్టర్ లా కనిపిస్తున్నాడు. లాంగ్ హెయిర్ తో, ఆటిట్యూడ్ చూపిస్తూ నిల్చున్న ప్రభాస్ లుక్ చాలా డిఫరెంట్ గా ఉంది. ఖాకీ చొక్కా వేయకపోయినా, ఆ కటౌట్ లో ఉన్న పవర్ చూస్తుంటే.. ఇది రెగ్యులర్ పోలీస్ డ్రామా కాదని, వంగా మార్క్ "మాస్ కాప్" సినిమా అని క్లారిటీ వచ్చేసింది. పైకి 'యానిమల్' ఛాయలు కనిపిస్తున్నా, సందీప్ రెడ్డి వంగాని అంచనా వేయడం అంత సులభం కాదు. అర్జున్ రెడ్డి నుంచి యానిమల్ వరకు ప్రతి సినిమాతో ఆడియెన్స్ ని సర్ప్రైజ్ చేస్తూనే వచ్చాడు. కాబట్టి ఈ గాయాల వెనుక, ఆ మందు బాటిల్ వెనుక మనం ఊహించని సరికొత్త కథ ఉండే ఛాన్స్ ఉంది. పోస్టర్ లో కనిపించే సిమిలారిటీస్ కేవలం శాంపిల్ మాత్రమే, థియేటర్లో అసలు విశ్వరూపం వేరేలా ఉండొచ్చు. వంగా టేకింగ్ లో ఉన్న మ్యాజిక్ అదే మరి. ఏదేమైనా న్యూ ఇయర్ రోజు ప్రభాస్ ఫ్యాన్స్ కి ఫుల్ మీల్స్ దొరికినట్లే. భద్రకాళి పిక్చర్స్, టీ సిరీస్ కలిసి నిర్మిస్తున్న ఈ సినిమా పాన్ ఇండియా స్థాయిని దాటి గ్లోబల్ లెవెల్ లో ప్రకంపనలు సృష్టించడానికి రెడీ అవుతోంది. యానిమల్ రేంజ్ ఇంటెన్సిటీకి, ప్రభాస్ మార్క్ హీరోయిజం తోడైతే బాక్సాఫీస్ రికార్డులు ఏ రేంజ్ లో బద్దలవుతాయో ఊహించుకుంటేనే కిక్ వస్తోంది. చూడాలి మరి రాబోయే అప్డేట్స్ ఇంకా ఏ స్థాయిలో ఉంటాయో

# ఇద్దరు భామలతో రవితేజ మాస్ స్టెప్పులు

మాస్ మహారాజా రవితేజ హీరోగా కిషోర్ తిరుమల దర్శకత్వంలో వస్తోన్న తాజా సినిమా భర్త మహాశయులకు విజ్ఞప్తి. డింపుల్ హయాతి, ఆషికా రంగనాథ్ హీరోయిన్లుగా నటిస్తున్న ఈ సినిమా ఇప్పటికే షూటింగ్ ను పూర్తి చేసుకుని రిలీజ్ కు రెడీ అయింది. 2026 సంక్రాంతి కానుకగా జనవరి 13న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. కిషోర్ తిరుమలకు ఫ్యామిలీ సినిమాలపై మంచి గ్రిప్ ఉందనే విషయం ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. టీజర్, సాంగ్స్ కు మంచి రెస్పాన్స్ అలాంటి కిషోర్ తిరుమల దర్శకత్వంలో సంక్రాంతికి ఓ సినిమా వస్తుండటంతో అందరికీ ఈ సినిమాపై మొదటి నుంచి మంచి అంచనాలున్నాయి. దానికి తోడు ఈ సినిమా నుంచి ఇప్పటివరకు వచ్చిన టీజర్, సాంగ్స్ కు ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ రావడంతో మూవీపై మంచి హైపే నెలకొంది. ఇదిలా ఉంటే ఈ సినిమా నుంచి మేకర్స్ నెక్ట్స్ సాంగ్ ప్రోమోను రిలీజ్ చేశారు. వామ్మో వాయ్యో ప్రోమో ఇద్దరు హీరోయిన్లతో పాటూ రవితేజ కలిసి ఈ మాస్ సాంగ్ లో స్టెప్పులేయనున్నారు. వామ్మో వాయ్యో అంటూ సాగే ఈ సాంగ్ ప్రోమో చూస్తుంటే పాట మంచి డ్యాన్స్ నెంబర్ లానే అనిపిస్తుంది. సాంగ్ లో రవితేజ, ఆషిక, డింపుల్ ముగ్గురూ పోటీ పడి డ్యాన్స్ చేసినట్టు అనిపిస్తుంది. ఈ సాంగ్ కు సంబంధించిన ప్రోమోను రిలీజ్ చేస్తూ ఫుల్ సాంగ్ ను జనవరి 2న రిలీజ్ చేయనున్నట్టు వెల్లడించారు. ఈ సాంగ్ కు భీమ్స్ సిసిరోలియో మంచి క్యాచీ ట్యూన్ ను అందించినట్టు ప్రోమో చూస్తేనే అర్థమవుతుంది. దేవ్ పవార్ సాహిత్యం అందించిన ఈ పాటను స్వాతి రెడ్డి ఆలపించగా, ఎస్ఎల్వీ సినిమాస్ బ్యానర్ లో సుధాకర్ చెరుకూరి ఈ సినిమాను నిర్మించారు. కాగా ఈ సినిమాలో మ్యారీడ్ మ్యాన్ గా కనిపించనున్నారు. ఓ వైపు భార్య, మరోవైపు ప్రియురాలి మధ్య నలిగిపోయే వ్యక్తిగా రవితేజ భర్త మహాశయులకు విజ్ఞప్తి మూవీతో ఏ మేరకు మెప్పిస్తారో చూడాలి



# ప్రేమ మళ్లీ తలుపు తడితే తీయడానికి సిద్దంగా!



స్వేఛగా జీవించడంపై నిరభ్యంతరంగా మాట్లాడటంలో ఎప్పుడూ ముందుంటుంది మలైకా అరోరా. మాజీ భర్త ఆరాజ్ ఖాన్ నుంచి విడిపోయిన మలైకా అరోరా తన కంటే వయసులో చిన్నవాడైన అర్జున్ కపూర్ తో సహజీవనం చేసిన సంగతి తెలిసిందే. ఆ ఇద్దరూ కలిసి బహిరంగంగా షికార్లు చేసారు. అతడితో తన శృంగార జీవితం చాలా బావుందని కొన్నిసార్లు మలైకా బహిరంగంగా అంగీకరించారు. ఇద్దరి బాండింగ్ చూసి పెళ్లి కూడా చేసుకుంటారు? అన్న ప్రచారం జరిగింది. కానీ ఆ రిలేషన్ షిప్ కి బ్రేక్ తప్పలేదు. ఆ తర్వాత కొంత కాలానికి శ్రీలంక క్రికెటర్ కుమార్ సంగక్కారతో చెట్టా పట్టాలేసుకుని తిరుగుతందనే ప్రచారం జరిగింది. ఐపీఎల్ మ్యాచ్ ల సందరరేగా ఇద్దరు క్లోజ్ గా ఉన్న ఫోటోలు నెట్టింట వైరల్ అయ్యాయి. కానీ ఆ తర్వాత మళ్లీ ఇద్దరు మీడియా కంట పడలేదు. దీంతో అది స్నేహమా? అన్న సందేహాలు నెట్టింట వ్యక్తమవుతున్నాయి. అంతేనా మరోసారి ఓ 30 ఏళ్ల కుర్రాడితో కలిసి ఉన్న ఫోటోలు కూడా నెట్టింట వైరల్ అవ్వడంతో? అతడితోనూ డేటింగ్ మొదలు పెట్టిందా? అంటూ బాలీవుడ్ మీడియా కోడై కూసింది. కానీ అతడి వివరాలు మాత్రం ఇప్పటికీ గోప్యంగానే ఉన్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా స్వేచ్ఛా జీవితం గురించి మాట్లాడుతూ మళ్లీ ప్రేమ అన్నది తలుపు తడితే తీయడానికి మాత్రం తాను సిద్దంగానే ఉన్నట్లు ప్రకటించింది. 'కొందరితో ప్రేమలో పడ్డాను. కానీ ఎప్పుడూ విసుగు చెందలేదు. ఇప్పటికీ లైఫ్ ని ఎంతో ఆస్వాదిస్తున్నాను. ప్రేమ అనే ఆలోచన ఎంతో ఇంట్రెస్టింగ్ గా అనిపిస్తుంది. ప్రేమను పంచడమే కాదు అందించడం అంటే చాలా ఇష్టమంది. 'అలాగని ఇప్పుడు ప్రేమకోసం ఎదురు చూడాలేదు. కానీ అదే ప్రేమ నన్ను వెతుక్కుంటూ వస్తే మాత్రం ఇంటి తలుపు తీయకుండా ఉండలేనంది. ఎవరి నుంచైనా ప్రేమను పొందడం అంత సులభం కాదు. తల్లిదండ్రుల ప్రేమ అయినా? ప్రియుడు ప్రేమ అయినా అదృష్టం ఉంటేనే దక్కుతుందంది. మరి పైన పేర్కొన్న ప్రేమికుల సంగతేంటి? అన్నది మాత్రం రివీల్ చేయలేదు. మలైకా తాజా వ్యాఖ్యల్ని బట్టి చూస్తుంటే అవన్నీ పుకార్లే నని తెలుస్తోంది. ప్రేమ విషయాన్ని మలైకా దాచే నటి కాదు. ఇలాంటి విషయాలు ఎంతో ఓపెన్ గా మాట్లాడుతుంది. అలాంటి నటికి ప్రేమను రహస్యంగా దాచేయాల్సినంత అవసరం ఏముంటుంది? అన్నది ఆలోచించాల్సిన విషయమే. మలైకా అరోరా చివరిగా 'థామా'లో 'పాయిజన్ బేబి' సాంగ్ తో అలరించింది. ఐటం బామగా అవకాశాలు అందుకోవడంలో బాగా వెనుక బడింది. అమ్మడు ఎంత మెయింటెన్ చేస్తున్నా? వయో భారం మాత్రం వెంటాడుతూనే ఉంది

